గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక








హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 217, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, ఆదివారం - 15 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు



- శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో మోసాలు చేశారని మండిపాటు
- హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కటొక్కటి బయటకు వస్తున్నాయన్న మంత్రి
- మదర్ డైరీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్లు, కొండా సురేఖకు విజ్ఞప్తి

**హైదరాబాద్ :** శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీశ్ రావుకు బినామీగా ఉంది అని ఆరోపించారు.

# పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా..?

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

### పేదవాళ్లకు లక్షల పట్టాలు అందజేశాం

### అసలు దివ్యాంగుల ఇండ్లను ఎందుకు కూలగొట్టాల్సి వచ్చిందో ఒక్క కారణం చెప్పగలరా..?



**నాగర్‌కర్నూల్ :** పేద ప్రజల కడుపు కొట్టడానికి ముఖ్యమంత్రి అయ్యావా..? అని రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్‌లో కొద్ది రోజుల క్రితం పేదలు, దివ్యాంగులకు చెందిన 75 ఇండ్లను రేవంత్ సర్కార్ నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కేటీఆర్ మాట్లాడారు. పేదవాళ్లు అనే సోయి లేకుండా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. ఈ ఏడాది ఆగస్టు 29న తెల్లవారుజామున 3 గంటలకు 75 ఇండ్లను నేలమట్టం చేశావు. దివ్యాంగులనే ఇంకితజ్ఞానం లేకుండా వారి నివాసాలపైకి బుల్డోజర్లను పంపి ఇండ్లను కూల్చేశావు. పాలమూరు బిడ్డల ఆశీర్వాదంతోనే సీఎం అయ్యాను.. నేను పాలమూరు బిడ్డను అని పదేపదే చెబుతావు. మరి పేద ప్రజల కడుపు కొట్టడానికి సీఎం అయ్యావా..? అసలు దివ్యాంగుల ఇండ్లను ఎందుకు కూలగొట్టాల్సి వచ్చిందో ఒక్క కారణం చెప్పగలరా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. గవర్నమెంట్ జాగాలో ఇల్లు కట్టుకుంటే.. అలాంటి స్థలాలకు చిత్తశుద్ధితో కేసీఆర్ ప్రభుత్వం 58, 59 జీవో కింద రెగ్యులరైజ్ చేశాం. పేదవాళ్లకు లక్షల పట్టాలు అందజేశాం. జీవో 59 కింద 120 గజాల స్థలం కంటే ఎక్కువ ఉంటే.. నామమాత్రపు ఫీజుతో రెగ్యులరైజ్ చేశాం. మీరేమో దివ్యాంగులను రోడ్డు మీద పడేసి.. వాళ్ల గోస పుచ్చుకున్నారు. ఆ పేదలకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పది రోజుల పాటు అండగా ఉన్నారు. వాళ్లను శిబిరానికి తరలించి ఆదుకునే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి నీకు సంస్కారం ఉంటే, పేదల పట్ల ప్రేమ ఉంటే.. వెంటనే ఆ 75 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించు. ఏ అధికారులైతే అక్రమంగా, అన్యాయంగా దివ్యాంగులను రోడ్ల మీద పడేశారో వారిపై చర్య తీసుకో. గతంలో నీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాను చిత్తు కాగితలం చూసి, విలువ ఇవ్వని అధికారులపై చర్య తీసుకో.. వారిని సస్పెండ్ చేస్తావో, సర్వీసు నుంచి తొలగిస్తావో.. దమ్ముంటే ఏదో ఒక నిర్ణయం తీసుకో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేలు బజారున పడి కొట్టుకోవడం బాధగా ఉంది



- గాంధీ, కౌశిక్ రెడ్డిల వివాదంపై మల్లు భట్టి స్పందన
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఉపేక్షించదని వ్యాఖ్య
- ప్రతిపక్ష నేతలపై తమకు గౌరవం ఉందన్న డిప్యూటీ సీఎం

## హైడ్రా చట్టబద్ధమైనదే కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ హైడ్రా హాట్ టాపిక్ అయ్యింది. అయితే.. ఇటీవల తెలంగాణ హైకోర్టు హైడ్రా గురించి పలు ప్రశ్నలు వేసింది. ఈ క్రమంలో స్పందించిన కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా చట్టబద్ధమైనదే అని చెప్పారు. అక్టోబర్ లోపు హైడ్రాకు సంబంధించిన ఆర్డినెన్స్ వస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రాకు విశేష అధికారాలు కూడా వస్తాయని పేర్కొన్నారు. హైడ్రా చట్టబద్ధమైనదే అన్నారు. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందనీ.. నీటి పారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. తెలంగాణలో చెరువులు, జలాశయాలను

## పిఠాపురం వెళ్లినా పవన్ ను టచ్ చేయని జగన్

### ఆయన ఆర్టిస్టు కానీ చంద్రబాబు డ్రామా ఆర్టిస్టు అన్నా జగన్

### ఏలేరు వరదలకు చంద్రబాబే కారణమంటూ తీవ్ర విమర్శలు చేసిన జగన్.

**అమరావతి :** ఏపీలో గత వైసీపీ పాలన నుంచి తాజా అసెంబ్లీ ఎన్నికల వరకూ పవన్ కళ్యాణ్ పై సీఎంగా ఉన్న వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేసేవారు. జగన్ విమర్శలు చూసి ఆయన కేబినెట్లోని కాపు మంత్రులు కూడా సీఎంను ప్రసన్నం చేసుకునేందుకు ఆయన కంటే ఎక్కువగా పవన్ పై విమర్శలు గుప్పించేవారు. చివరకు పవన్ ను తిట్టిన మంత్రులంతా ఓటమిపాలయ్యారు. అంతే కాదు గతంలో వైసీపీకి అండగా నిలిచిన కాపు ఓటు బ్యాంకు కూడా పవన్ ప్రభావంతో ఆ పార్టీకి పూర్తిగా దూరమైంది.



వివరాలు 2లో..

## సీతారాం ఏచూరికి చైనా లాల్ సలామ్

**న్యూఢిల్లీ, :** ఇటీవలే కన్నుమూసిన సీపీఎం ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సీతారాం ఏచూరి పార్థివ దేహానికి పలువురు రాజకీయ నాయకులు, వామపక్ష సిద్ధాంతవాదులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, జననాట్య మండలి కళాకారులు కన్నీటి నివాళి అర్పిస్తోన్నారు.



వివరాలు 2లో..

-లాల్ సలామ్ అంటూ నినదిస్తోన్నారు.

-అన్ని కమ్యూనిస్ట్ దేశాల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకుడు సీతారాం ఏచూరి

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు



అమరావతి:కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్రప్రభుత్వం మార్చడం సంతోషమని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్‌లో పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతి స్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు. వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ,

## 42 ఏళ్లలో దోడాలో ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి..

- ఇవాళ దోడా జిల్లాలో జరిగే మెగా ఎన్నికల ర్యాలీలో పాల్గొననున్న ప్రధాని
- 1982 తర్వాత దోడాలో ఓ ప్రధానమంత్రి పర్యటించడం ఇదే మొదటిసారి
- జమ్మూ డివిజన్‌లోని మొత్తం 43 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న బీజేపీ
- సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీలలో జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు



2లో

### మోదీ అరుదైన ఘనత!

**న్యూఢిల్లీ, :** కట్టుదిట్టమైన భద్రతా మధ్య జమ్మూ కశ్మీర్‌లోని దోడా జిల్లాలో జరిగే మెగా ఎన్నికల ర్యాలీలో ఇవాళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ ర్యాలీలో ప్రసంగించడం ద్వారా బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. కాగా, ఈ ఎన్నికల ర్యాలీలో పాల్గొనడం ద్వారా మోదీ అరుదైన ఘనత సాధించనున్నారు. గత 42 ఏళ్లలో దోడాలో ఓ ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. "ప్రధాని మోదీ శనివారం దోడాలో తన మొదటి ఎన్నికల సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## జగన్ ఐదేళ్ల పాలనే అతి పెద్ద విపత్తు...

## చంద్రబాబు ప్రజలను గట్టెక్కించారు

- గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఇబ్బందులు వచ్చాయన్న నాదెండ్ల
- ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపాటు



వివరాలు 2లో..

## చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం...

## రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు



వివరాలు 2లో..

- చరిత్రలో రేవంత్ రెడ్డిలాంటి సీఎంలను చాలామందిని చూశామన్న కేటీఆర్
- కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్యలతో పోలిస్తే రేవంత్ చాలా చిన్నోడని విమర్శ

**హైదరాబాద్ :** తాము చంద్రబాబు, వైఎస్

### హైదరాబాద్ భాషలో రేవంత్ రెడ్డి ఓ బుల్లెబ్బాయ్ అని చురక

రాజశేఖరరెడ్డి వంటి వారితోనే కొట్లాడామని, కానీ వారికింద రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్... ఆయనను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.

## హైదరాబాద్ నుంచి గొల్లపూడి మీదుగా

## అమరావతికి నరుక్కొచ్చిన చంద్రబాబు

### గొల్లపూడి దగ్గర తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు

**అమరావతి :** కేంద్రంలో, రాష్ట్రంలో.. రెండుచోట్లా జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే)ప్రభుత్వాలే ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంట పండుతోంది. అభివృద్ధికి రాచబాటలు వేసుకోవడానికి ఇంతకంటే అనువైన సమయం,సందర్భం రాదని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందుకనుగుణంగా ఆయన ప్రణాళికలు రచించుకుంటున్నారు. దీనిలో భాగంగానే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తీర్ణం పనులు జరగబోతున్న సంగతి తెలిసిందే. వాస్తవానికి ఈ రహదారిని దండు మల్కాపూర్‌నుంచి జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి వరకు మాత్రమే విస్తరించాలని భావించారు.


అమరావతికి ఆనుకొని విజయవాడ



అయితే విజయవాడ నగరం ఏపీ రాజధాని అమరావతికి ఆనుకొని ఉంటుంది. కేవలం నది ఒక్కటే అడ్డు. ఒడ్డుకు అవతల అమరావతి ఉంటే ఇవతల విజయవాడ ఉంటుంది. దీంతో విజయవాడ నగరంలో భాగమైన గొల్లపూడి వరకు రహదారిని

### రాయితీపై విక్రయించడంతో

## ఉల్లి ధరలు దిగొచ్చాయి



2లో

- ఉల్లిని సబ్సిడీపై రూ.35కు విక్రయిస్తున్న కేంద్రం
- దీంతో నగరాల్లో తగ్గిన ఉల్లి ధరలు
- ఉల్లి ధరలు అందుబాటులో ఉన్నాయన్న కేంద్రం

**న్యూఢిల్లీ, :** ఉల్లిని రాయితీపై విక్రయించడం వల్ల ప్రధాన నగరాలలో ధరలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు

మొదటి పేజి తరువాయి

శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీశ్ రావుకు బినామీగా ఉంది అని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గెలిచిన డైరెక్టర్లకు ఎన్నికల అధికారితో కలిసి మంత్రి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరుకు ఆరు స్థానాలు గెలుచుకుందన్నారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల్లో మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచి అందే నెయ్యితో లడ్డూలు తయారయ్యేలా చూడాలని మరో మంత్రి కొండా సురేఖను కోమటిరెడ్డి కోరారు. వేములవాడ దేవస్థానం లడ్డూల తయారీకి కూడా మదర్ డైరీ నెయ్యిని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. మదర్ డైరీని ఇలా ఆదుకోవడం ద్వారా ఈ డైరీకి ఉన్న రూ.60 కోట్ల అప్పును త్వరగా తీర్చవచ్చని తెలిపారు. పాల ఉత్పత్తిలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మదర్ డైరీ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

## ఎమ్మెల్యేలు బజారున పడి కొట్టుకోవడం బాధగా ఉంది

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, పాడి కౌశిక్ రెడ్డిల మధ్య నెలకొన్న వివాదంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించారు. బాధ్యత కలిగిన ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం తనకు బాధ కలిగించిందని చెప్పారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం ఈరోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాన్ని గౌరవించాలనే తాము సంయమనం పాటించామని భట్టి విక్రమార్క చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని... కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును కూడా లాక్కున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మాదిరిగా తాము వ్యవహరించడం లేదని చెప్పారు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతుక ఉండాలనే తాము కోరుకుంటున్నామని తెలిపారు. ప్రతిపక్ష నేతలపై తమకు గౌరవం ఉందని చెప్పారు.

## హైడ్రా చట్టబద్ధమైనదే కమిషనర్ రంగనాథ్

మొదటి పేజి తరువాయి

నీటి పారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. తెలంగాణలో చెరువులు, జలాశయాలను కబ్జాల నుంచి కాపాడేందుకు హైడ్రాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తీసుకొచ్చిన జీవో 99 చట్టబద్ధతను సవాల్ చేస్తూ నానక్‌రామ్‌గూడకు చెందిన లక్ష్మీ పిటిషన్ దాఖలు చేశారు. జీహెచ్ఎంసీ యాక్ట్ కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని పిటిషనర్ ప్రశ్నించారు. హైడ్రా చట్టబద్ధతను రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు హైల్చివేశారని మండిపడింది. వివరణ తీసుకోకుండా నిర్మాణాలు కూల్చడం ఏంటని నిలదీసింది. జీవో 99పై వివడ్రా వ్యవహారంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కొన్ని నిర్మాణాలను కూలిన ఇవ్వాలంటూ ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైడ్రాకు ఉన్న చట్టబద్ధతను ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. . తదుపరి విచారణను రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ, భారతదేశం సాధించిన విజయాలకు గుర్తుగా "శ్రీ విజయపురం" పేరు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కొనియాడారు. భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## జగన్ ఐదేళ్ల పాలనే అతి పెద్ద విపత్తు...
## చంద్రబాబు ప్రజలను గట్టెక్కించారు

మొదటి పేజి తరువాయి


అమరావతి : వైసీపీ అధినేత జగన్ పై ఏపీ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వరదలు, వర్షాలతో భారీ నష్టం వాటిల్లిందని, లక్షలాది మంది ప్రజలు ముంపు బారిన పడ్డారని... ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా క్షేత్ర స్థాయిలో ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 74 ఏళ్ల వయసులో తన అనుభవంతో విపత్తు నుంచి ప్రజలను గట్టెక్కించారని కొనియాడారు. గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాపాల వల్లే ఈరోజున ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని నాదెండ్ల విమర్శించారు. పిఠాపురంకు వెళ్లి పది పేపర్లను చేతిలో పెట్టుకుని పెద్ద జ్ఞానిలా జగన్ హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలను ఆదుకోవాలన్న ఆలోచన జగన్ కు ఉందా? అని ప్రశ్నించారు. మూడు నెలల కూటమి పాలన చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఏనాడైనా జగన్ జేబులో నుంచి లక్ష రూపాయలు సామాన్యుడికి సాయం చేశారా? అని నాదెండ్ల ప్రశ్నించారు. సీఎంగా ఉన్నప్పుడు పరదాలు కప్పుకుని ప్రజలకు కనిపించకుండా జగన్ తిరిగారని... అధికారం పోయిన తర్వాత ఇప్పుడు మళ్లీ జనాల్లోకి వచ్చారని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో విపత్తులు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ ఏనాడూ విమర్శలు చేయలేదని చెప్పారు. నాయకుడు అంటే చంద్రబాబు, పవన్ లాగా స్పందించే మనసు ఉండాలని అన్నారు. పేపర్లు చేతిలో పెట్టుకుని ఊగిపోతే జగన్ లీడర్ అనిపించుకోలేరని చెప్పారు. చంద్రబాబు ప్రతిరోజు నాలుగు సార్లు వరదల్లో తిరిగారని... జగన్ ఏరోజైనా ప్రజల కోసం పని చేశారా? అని ప్రశ్నించారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

## రాయితీపై విక్రయించడంతో ఉల్లి ధరలు దిగొచ్చాయి

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** ఉల్లిని రాయితీపై విక్రయించడం వల్ల ప్రధాన నగరాలలో ధరలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సెప్టెంబర్ 5 నుంచి కేంద్రం పలు నగరాల్లో ఉల్లిని కిలో రూ.35కి సబ్సిడీపై విక్రయిస్తోంది. దీంతో సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 13 వరకు ఢిల్లీలో ఉల్లి ధర రూ.60 నుంచి రూ.55కి, ముంబైలో రూ.61 నుంచి రూ.56కు, చెన్నైలో రూ.65 నుంచి రూ.58కి దిగొచ్చినట్టు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సీసీఎఫ్), నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్) ఆధ్వర్యంలో ఔట్‌లెట్లు, మొబైల్ వ్యాన్ల ద్వారా రిటైల్ వినియోగదారులకు ఢిల్లీ, ముంబైలలో సబ్సిడీ ఉల్లిని విక్రయించారు. చెన్నై, కోల్‌కతా, పాట్నా, రాంచీ, భువనేశ్వర్, గౌహతిలలోనూ ఔట్‌లెట్లు ప్రారంభించారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్, కేంద్రీయ భండార్, సఫాల్ ఔట్‌లెట్లలో విక్రయిస్తుండటంతో ఉల్లి ధరలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం 40 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జులై నాటికి భారత్ 2.6 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో 16.07 లక్షల టన్నుల ఉల్లిని ఎగుమతి చేసింది.

## చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం...
## రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు



ఆయనను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. "చరిత్రలో నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులు... నీలాంటి తలమాసిన ముఖ్యమంత్రులు మస్తుగ (ఎంతోమంది) వచ్చారు... మస్తుగ పోయారు. పెద్దపెద్దవాళ్లతో కొట్లాడాం. చంద్రబాబుతో కొట్లాడాం... రాజశేఖర రెడ్డితో కొట్లాడాం... కిరణ్ కుమార్ రెడ్డితో, రోశయ్యతోనూ కొట్లాడాం... ఇలా ఎంతోమందితో తలపడ్డాం. వాళ్లందరికంటే కూడా నువ్వు (రేవంత్ రెడ్డి) చాలా చిన్నోడివి. నువ్వు చిట్టినాయుడివి. చాలా చిన్నవాడివి. మా భాషలో... హైదరాబాద్ భాషలో చెప్పాలంటే నీలాంటి వాడిని బుల్లబ్బాయ్ అంటాం... నీలాంటి బుల్లెబ్బాయిలను... చిట్టినాయుడులను చాలా మందిని చూశాం. ఏం ఫరక్ పడేది లేదు. వెంట్రుక కూడా పీకలేవు కానీ, నాలుగు రోజులు ఏదో పైశాచిక ఆనందం. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నాను... నేనేదో పెద్దవాడిని అయ్యానని ఎగిరెగిరి పడుతున్నావ్.. కానీ రేవంత్ రెడ్డి అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. నీ దుష్టసంప్రదాయం నువ్వు పదవిలో నుంచి దిగిపోయాక నిన్ను వెంటాడుతుందని హెచ్చరిస్తున్నాను" అని మండిపడ్డారు.

కౌశిక్ రెడ్డిని ఆలింగనం చేసుకున్న కేటీఆర్

కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్ ఆయనను ఆలింగనం చేసుకొని... ఆప్యాయంగా పలకరించారు. టైగర్ కౌశిక్ భాయ్ అంటూ సంబోధించారు. అనంతరం బైపాస్ సర్జరీ చేయించుకున్న కౌశిక్ రెడ్డి మామ కృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# 42 ఏళ్లలో దోడాలో ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి..

మొదటి పేజి తరువాయి



"ప్రధాని మోదీ శనివారం దోడాలో తన మొదటి ఎన్నికల సమావేశాన్ని నిర్వహించనున్నారు. 42 సంవత్సరాలలో ఏ ప్రధానమంత్రి దోడాను సందర్శించలేదు. ఇలా ఓ ప్రధాని 42 ఏళ్ల తర్వాత మొదటిసారిగా దోడాలో పర్యటించడం అనేది ఒక ముఖ్యమైన సంఘటన. 1982లో దోడాలో అప్పటి ప్రధానమంత్రి (ఇందిరా గాంధీ) పర్యటించడం జరిగింది" అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, జమ్మూకశ్మీర్ బీజేపీ ఎన్నికల ఇంచార్జి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దోడా, కిష్త్వార్, రాంబన్-చీనాబ్ వ్యాలీలోని మూడు జిల్లాలలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు సెప్టెంబర్ 18న ఓటింగ్ జరగనుంది. దీంతో ఆయా ప్రాంతాలలోని బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా శనివారం నాటి ర్యాలీలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కిష్త్వార్ జిల్లాలో బీజేపీ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించారు. అప్పటి నుండి దోడా ప్రజలు ప్రధానిని చూడటానికి, ఆయన మాటలు వినడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని బీజేపీ నేత ఒకరు చెప్పారు. ఇక తాజా ప్రధాని పర్యటన జమ్మూలోని పార్టీ అభ్యర్థులకు ఎన్నికల్లో విజయావకాశాలను పెంచడం ఖాయమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. కాగా, జమ్మూ డివిజన్‌లోని మొత్తం 43 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది. గత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో ఆ పార్టీకి 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంతం నుండి పార్టీ మొత్తం 25 స్థానాలను గెలుచుకుంది. ఇక తాజా అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీలలో ఓటింగ్ జరగనుంది. ఫలితాలు అక్టోబర్ 8న వెలువడుతాయి. 10 సంవత్సరాలలో జమ్మూ కశ్మీర్‌లో ఇవే మొదటి అసెంబ్లీ ఎన్నికలు. అలాగే ఆర్టికల్ 370, 35%ూ% రద్దు తర్వాత జరగనున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కూడా. ఇదిలాఉంటే.. హోంమంత్రి అమిత్ షా గత శనివారం జమ్మూలో ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన విషయం తెలిసిందే. అలాగే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం రాంబన్ జిల్లాలో మరో ర్యాలీ నిర్వహించారు.

## రేవంత్, పోలీసులకు హరీశ్ రావు హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



లాల్ సలామ్ అంటూ నినదిస్తోన్నారు.

ఈ ఉదయం దేశ రాజధానిలోని వసంత్ కుంజ్‌లో గల నివాసం నుంచి ఏచూరి పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో భాయ్ వీర్ సింగ్ మార్గ్‌లో గల సీపీఎం కేంద్ర కార్యాలయం ఏకే గోపాలన్ భవన్‌కు తీసుకుని వచ్చారు. పార్టీ నాయకులు, సీపీఎం అభిమానుల సందర్శన కోసం ఉంచారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయి రెడ్డి.. నివాళి అర్పించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, కాంగ్రెస్ నేతలు మణిశంకర్ అయ్యర్, రమేష్ చెన్నితల, డీఎంకే నాయకులు ఉదయనిధి స్టాలిన్, టీఆర్ బాలు, దయానిధి మారన్, చరిత్రకారిణి రొమిల్లా థాపర్.. ఇలా పలువురు ప్రముఖులు సీతారాం ఏచూరి పార్థిక దేహానికి నివాళి అర్పించారు. భారత్‌లోని చైనా రాయబారి గు ఫెయ్‌హాంగ్ సైతం ఏచూరికి నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. కొద్దిసేపటి కిందటే ఆయన ఏకే గోపాలన్ భవన్‌కు వచ్చారు. ఏచూరి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని ఓదార్చారు. అనంతరం పాలస్తీనా, వియత్నాం దేశాల రాయబారి అద్నన్ అబు- అల్ హైజా, ఎన్‌గుయెన్ థన్హ్- హై కూడా సీతారాం ఏచూరి నివాళి అర్పించారు. దాదాపుగా ప్రపంచంలో గల అన్ని కమ్యూనిస్ట్ దేశాల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకుడు సీతారాం ఏచూరి. అందుకే వారంతా కూడా ఆయనకు నివాళి అర్పించారు. చైనా అధికారిక న్యూస్ ఏజెన్సీ గిన్‌హువా కూడా సీతారాం ఏచూరి కన్నుమూత పట్ల ప్రత్యేకంగా ఓ ఆర్టికల్‌ను ప్రచురించింది. తీవ్ర అనారోగ్య సమస్యలతో సీతారాం ఏచూరి కిందటి నెల 19వ తేదీన ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరారు. న్యుమోనియా తరహా ఇన్‌ఫెక్షన్ వల్ల ఊపిరితిత్తుల సంబంధిత ఇబ్బందుల బారిన పడ్డారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తడంతో ఆయనను ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. కొద్దిరోజులు వెంటిలేటర్‌పైనా ఉన్నారు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 12వ తేదీన తుదిశ్వాస విడిచారు.

## హైదరాబాద్ నుంచి గొల్లపూడి మీదుగా
## అమరావతికి నరుక్కొచ్చిన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఒడ్డుకు అవతల అమరావతి ఉంటే ఇవతల విజయవాడ ఉంటుంది. దీంతో విజయవాడ నగరంలో భాగమైన గొల్లపూడి వరకు రహదారిని విస్తరించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను సిద్ధం చేస్తున్నారు. దీనికి ముందే 182 కిలోమీటర్లకు సంబంధించి డీపీఆర్ తయారుచేయాలనుకున్నా ఇప్పుడు గొల్లపూడిని కూడా చేర్చారు. 182 కిలోమీటర్లకు అదనంగా మరో 40 కిలోమీటర్లను విస్తరించాల్సి ఉంటుంది.

గొల్లపూడి దగ్గర తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు

జగ్గయ్యపేట నంచి విజయవాడ నగరంలోకి రావాలంటే గొల్లపూడి మీదుగా ప్రయాణించాలి. అయితే ఇక్కడ తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులుంటాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరువరుసల విస్తరణలో భాగంగా గొల్లపూడి వరకు పొడిగించడంతో రవాణాదారులకు, నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. డీపీఆర్ తయారుచేసే బాధ్యతను కన్సల్టెంట్ కు అప్పగించబోతున్నారు. ఎవరికి అనేది వచ్చే నెల చివరకు స్పష్టత రానుంది. ఈ రహదారి విస్తరణలో భాంగా 17 బ్లాక్ స్పాట్స్ ను రూ.325 కోట్లతో చక్కదిద్దుతున్నారు. దీంతో నందిగామ దగ్గర నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డు పనులను ఈ టెండరు పరిధి నుంచి తొలగించారు.

## వ్యవసాయ మోటార్లకు సోలార్ పంపుసెట్లు

ధర్మారం: ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలుగా మార్చుకున్నామని చెప్పారు. పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మంత్రి శ్రీధర్బాబుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.." ప్రజా ఆకాంక్షలను చట్టాలుగా మార్చాం. 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేశాం. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రుణమాఫీ చేశాం. అర్హత ఉన్న ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం. రుణమాఫీ అంశంలో వెనకడుగు వేయం. పంటల బీమా ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా 30 నుంచి 40 గ్రామాల్లో వ్యవసాయ మోటార్లకు సోలార్ పంపుసెట్లు పెట్టబోతున్నాం. సోలార్తో రైతులకు ఉచితంగా విద్యుత్ పొందడమే కాకుండా ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ ఖర్చుతో ఇండ్లకు సౌర విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం. ఇటీవల సీఎం రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధర్బాబు విదేశాలకు వెళ్లి పరిశ్రమల ఏర్పాటు కోసం రూ.36 వేల కోట్ల ఎంవోయూలు చేసుకున్నారు" అని తెలిపారు. అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టంచేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొందరికి రుణమాఫీ కాలేదని మంత్రి తెలిపారు. రూ. లక్ష రుణమాఫీ చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్ల సమయం తీసుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేసినట్టు గుర్తు చేశారు. గురువారం ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఘర్షణ పడిన విషయాన్ని గుర్తు చేస్తూ.. దానిని కాంగ్రెస్కు అంటగడుతున్నారని శ్రీధర్ బాబు మండిపడ్డారు.

## రైతులకు, సైనికులకు కాంగ్రెస్ ద్రోహం చేసింది

**న్యూఢిల్లీ, :** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ కురుక్షేత్రలో మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హర్యానాలో మళ్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ ఖాయమన్నారు. ఈ ర్యాలీలో సీఎం నయాబ్ సైనీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అలాగే భాజపా చెప్పింది.. కచ్చితంగా చేస్తుందని అన్నారు. రెండు రోజుల క్రితమే తాము హర్యానాకు ప్రయోజనం కలిగించే పెద్ద నిర్ణయం తీసుకున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వారికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉద్యోగులకు అనుకూలమైన బీజేపీ ప్రభుత్వం కొత్త పెన్షన్ పథకాన్ని తీసుకొచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. "ఇందులో ఉద్యోగులకు ఫిక్స్‌డ్ పెన్షన్ గ్యారెంటీ.. ఈ కొత్త పెన్షన్ స్కీమ్‌పై ప్రభుత్వ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేయడంతో విస్తృతంగా స్వాగతించారు. కాంగ్రెస్ రైతులకే కాదు దేశాన్ని కాపాడే సైనికులకు కూడా ద్రోహం చేసింది. మాజీ సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు చేసింది బీజేపీ ప్రభుత్వమే. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి సొమ్ము ఒక్క జిల్లాకే పరిమితమైంది. బీజేపీ రాగానే హర్యానాలో అభివృద్ధి మొదలైంది. బీజేపీ ప్రభుత్వం రాకంటే ముందు హర్యానాలో సగం ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉండేవి కావని.. కానీ నేడు ఇక్కడ 100 శాతం ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయి." అని ప్రధాని మోదీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్ మీ పొరుగున ఉందని, అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, అయితే హిమాచల్ పౌరులెవరూ సంతోషంగా లేరని ప్రధాని మోదీ అన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ న్యాయమైన జీతాల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పీఎం గుర్తు చేశారు. సీఎం, మంత్రులు జీతాలు మానేస్తారంటూ సాకులు చెప్పారని, స్కూళ్లు, కాలేజీలు మూతపడే దశలో ఉన్నాయని, అక్కడి మహిళలకు రూ.1500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి నేటికీ వేలాది మంది మహిళలు ఎదురు చూస్తున్నారన్నారు.

## ఫేక్ వార్తలు ప్రచారం..
## టీవీ ఛానెల్‌కు పెద్దిరెడ్డి పరువు నష్టం నోటీసులు

తిరుపతి: తనపై నిరాధార వార్తలు వేసినందుకు బిగ్ టీవీకి పరువు నష్టం నోటీసులు ఇచ్చారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసులో పెద్దిరెడ్డిపై బిగ్ టీవీ తప్పుడు వార్తలు ప్రసారం చేసింది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి చర్యలకు దిగారు. కాగా.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై విష ప్రచారం చేసిన మరో మీడియా సంస్థకు నోటీసులు వెళ్లాయి. మదనపల్లి ఫైల్స్ దగ్ధం కేసులో పరువు నష్టం వేసేందుకు బిగ్ టీవీకి ఇప్పటికే పెద్దిరెడ్డి తరపు న్యాయవాదులు నోటీసులు పంపించారు. ఇక, తాజాగా బిగ్ టీవీకి పరువు నష్టం కింద రూ.50కోట్లకు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా తనపై నిరాధారంగా వార్తలు వేసి, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిపై న్యాయపరంగా బుద్ధి చెబుతామని పెద్దిరెడ్డి హెచ్చరించారు. ఇక, గతంలో ఈనాడు, ఈటీవీ, మహా న్యూస్‌కు పరువు నష్టం కింద 100 కోట్ల రూపాయలు చెల్లించాలని పెద్దిరెడ్డి నోటీసులు ఇచ్చారు. తనపై తప్పుడు వార్తలు రాసిన కారణంగా ఈనాడు, ఈటీవీకి రూ.50కోట్లు.. మహా న్యూస్‌కు రూ.50కోట్లు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## పిఠాపురం వెళ్లినా పవన్ ను టచ్ చేయని జగన్



చివరకు పవన్ ను తిట్టిన మంత్రులంతా ఓటమిపాలయ్యారు. అంతే కాదు గతంలో వైసీపీకి అండగా నిలిచిన కాపు ఓటు బ్యాంకు కూడా పవన్ ప్రభావంతో ఆ పార్టీకి పూర్తిగా దూరమైంది. దీంతో జగన్ కూడా రూటు మార్చినట్లు తెలుస్తోంది. తాజాగా పిఠాపురంలో ఏలేరు వరద ప్రాంతాల పరిశీలనకు వెళ్లిన వైఎస్ జగన్.. స్థానిక ఎమ్మెల్యే అయిన పవన్ కల్యాణ్ ను విమర్శించే సాహసం చేయలేదు. ఏలేరు వరదలకు చంద్రబాబే కారణమంటూ తీవ్ర విమర్శలు చేసిన జగన్.. పవన్ ను మాత్రం పల్లెత్తుమాట అనలేదు. దీంతో ఎప్పుడూ పవన్ పై దత్తపుత్రుడు, మూడు పెళ్లిళ్లంటూ విరుచుకుపడే జగన్ ఈసారి మాత్రం ఆయన గురించి మాట్లాడేందుకు ఎందుకు ఆసక్తిచూపలేదనే చర్చ జరుగుతోంది. అయితే పవన్ గురించి జగన్ ఒక్క మాట మాత్రం అన్నారు. ఆయన ఆర్టిస్టు కానీ చంద్రబాబు డ్రామా ఆర్టిస్టు అన్నారు. దీంతో జగన్ వ్యూహాత్మకంగానే పవన్ ను ఇగ్నోర్ చేశారా అన్న చర్చ జరుగుతోంది. వాస్తవానికి జగన్ పిఠాపురం వెళ్లారంటే కచ్చితంగా పవన్ ను టార్గెట్ చేస్తారని అంతా భావించారు. జనసేన నేతలు కూడా అందుకు ప్రిపేర్ అయిపోయారు. కానీ జగన్ పవన్ ను తిట్టకుండా కేవలం చంద్రబాబునే టార్గెట్ చేసి వెళ్లిపోవడంతో ఏం చేయాలో తెలియక అవే కౌంటర్లు వేసేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురంలో పవన్ కల్యాణ్ బరిలోకి దిగడంతో ఆయన్ను టార్గెట్ చేసేందుకు కాపు నేత ముద్రగడ పద్మనాభంతో పాటు ఇతర నేతల్ని కూడా జగన్ ప్రయోగించారు. కానీ అవన్నీ విఫలం కావడంతో పాటు కాపుల్ని టార్గెట్ చేస్తున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఇదే ఎన్నికల్లో వైసీపీని ముంచిందని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈసారి ఏలేరు వరదల పరిశీలన పేరుతో పిఠాపురానికి వచ్చినా పవన్ గురించి మాట్లాడకుండా జాగ్రత్త పడ్డారన్న ప్రచారం జరుగుతోంది.

# గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు

హైదరాబాద్ ,: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటామని తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసింది. గల్ఫ్ కార్మికుల కోసం తీసుకోవాల్సిన చర్యలపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఇతర ముఖ్య నేతలతో ఈ రోజు సమావేశం జరిగింది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ వినోద్ పాల్గొని, గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాల గురించి చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీనీ ఏర్పాటు చేయాలని.. అందులో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులను సభ్యులుగా నియమించి, వారి కోసం జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజా భవన్‌లో ప్రతి మంగళవారం , శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం "ప్రవాసి ప్రజావాణి" నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఈ నెల 20 వ తేదీ నుంచి గల్ఫ్ కోసం ప్రత్యేక కౌంటర్ ప్రారంభిస్తామని తెలిపారు. గురుకుల పాఠశాలలు, కళాశాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు.. వీటిలో చదవాలని అనుకునే వారికి 100 శాతం అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 7 డిసెంబర్ 2023 నుంచి గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గతంలో చనిపోయిన వారి కుటుంబాలకు మానవతా దృక్పథంతో లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఎన్ఆర్ఐ సెల్ సూచించింది. దీనిని తెలంగాణ ఏర్పడిన రోజు జూన్ 2 ,2014 లేదా ఏరోజు తీసుకుంటే బాగుంటుందనే దానిపై చర్చించారు. ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇప్పటికే తన వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్‌లో మృతి చెందిన రెండు కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి వారికి ఎక్స్‌గ్రేషియా అందజేశామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు భీమా మాదిరి గల్ఫ్ భీమా ఉండాలని సూచించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో సింగపూర్ , మలేషియా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టీపీసీసీ ఎన్ఆర్ఐ కన్వీనర్ ఇమిగ్రేషన్ 1982 యాక్ట్‌లో గల్ఫ్ దేశాల్లో 18 దేశాలు ఉంటాయని అందులో



సింగపూర్ లాంటి దేశాలు కూడా గల్ఫ్ కిందకు వస్తాయని గుర్తుచేశారు. తెలంగాణలో 150 ట్రేడ్ లైసెన్స్ మ్యాన్ పవర్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలు ఉన్నాయని సెట్విన్, టాంటం, న్యాక్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఏజెన్సీల పేరుతో మోసం జరుగుతుందని.. అలా జరగకుండా కఠినంగా వ్యవహ రించాలని అన్నారు. గల్ఫ్ కార్మికులు చనిపోతే శవం రావడానికి వారం రోజులకు పైగా పడుతుందని.. 48 గంటల్లో చనిపోయిన వ్యక్తి మృతదేహం తెలంగాణకు వచ్చేలా చూడాలని తెలిపారు. దేశంలో బెస్ట్ గల్ఫ్ పాలసీ కేరళ రాష్ట్రంలో ఉందని అక్కడ ఉన్న దానిని స్టడీ చేయాలని సూచించారు. కేరళలో జీడీపీ ప్రధానంగా గల్ఫ్ కార్మికుల ద్వారా వస్తోందని తెలంగాణ రాష్ట్రంలో కూడా జీడీపీ గల్ఫ్ కార్మికుల ద్వారా అభివృద్ధి జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, రేకులపల్లి భూపతి రెడ్డి , కెఆర్ నాగరాజు , మేడిపల్లి సత్యం, వాకిటి శ్రీహరి ముదిరాజ్ ,సీడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెలిచాల రాజేందర్ రావు , వినయ్ రెడ్డి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్ , తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ని తనిఖీ చేసిన

## సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్





టేకులపల్లి(గౌతమ్ న్యూస్): శనివారం పిఎసిఎస్ ఎరువుల దుకాణాన్ని సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ దర్శించి ఎరువుల గోధాము లో మందు కట్టల స్టాకును పరిశీలించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి పంట పొలాలకు, కావలసిన మందు



కట్టలను పిఎసిఎస్ దుకాణంలో కొనుగోలు చేసుకోవాలని తెలిపారు,వరి, మిర్చి పంటలకు కావలసిన అన్ని ఎరువులు,పురుగుమందులు దుకాణంలో స్టాక్ ఉన్నాయని వారు తెలియజేశారు ప్రతి ఒక్క రైతు ఎరువులు పురుగుమందులు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, ప్రేమ్ చారి, మోతిలాల్, హుస్సేన్, వెంకటేశ్వర్లు, ప్రతాప్ కుమార్, గురుమూర్తి, ఈరలాల్, రైతులు బాలాజీ, తేజావత్ రాజేష్, రమేష్, రాజు, ఈసం స్వామి, ఈసం రమేష్, మూతి రమేష్, రవి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం

## పండుగ ఉత్సవాలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి.

## గణేష్ మంటపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇది భారత పౌరులుగా మనం గర్వించదగ్గ విషయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు శనివారం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని మంటపాలు సందర్శించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు, సోదరభావాన్ని పెంపొందించేందుకు వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ దేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరికి ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఆనవాయితీని భవిష్యత్తులో మరింత ఉత్సహంగా నిర్వహించాలని సూచించారు. మంటపాలవద్ద పారిశుద్ధ్య సమస్య, విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉత్సవ కమిటీల భాద్యులు కూనంనేనిని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, పోలమూరి శ్రీనివాస్, రాంజి, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, సుగుణ, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల సమైక్య, లగడపాటి రమేష్, పి.సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు,దాసరి శ్రీనివాస్,నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువు అభివృద్ధి సుందరీకరణకు రూ.8.50 కోట్లు మంజూరు

## చింతలచెరువు ఆధునీకరణకు మరో రూ.కోటి మంజూరు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక కృషితో చెరువులకు మహర్దశ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని రెండు చెరువులకు అభివృద్ధి నిధులు మంజురైయ్యాయి. గతపాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక శిధిలమై కృంగిపోయి ప్రమాదకర పరిస్థితికి చేరిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు ప్రాజెక్టుకు అభివృద్ధికి, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని పలుమార్లు సంప్రదించి వత్తిడి చేసిఫలితంగా వెతికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబందించిన వివరాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం వెల్లడించారు. సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కట్ట అభివృద్ధితోపాటు సుందరీకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8.50 కోట్లు, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతలచెరువు ఆధునీకరణ, కట్ట అభివృద్ధికి రూ.కోటి మంజూరి లభించిందని కూనంనేని తెలిపారు. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, ఫలితంగా సింగభూపాలెం చెరువు నీటి వృధా అరికట్టడమేకాకుండా నీటి సామర్థ్యం పెరిగి చెరువు పరివాహక రైతులకు మేలుజగురుతుందని తెలిపారు. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం చింతల చెరువుతో ప్రతియేటా సమీప ప్రాంతాలకు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని కూనంనేని తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించిన ఎంఐఎం నాయకులు



కోరుట్ల,(గౌతమ్ న్యూస్): పట్టణం లొ ఇటివల ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఇల్లియస్ కు, ఉత్తమ ఉపాధ్యాయులు ముక్తార్, యుసుప్, ఇఫ్తేకర్ , సైఫోద్దీన్, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు సర్తాజ్ అహ్మద్ లను శనివారం రోజున కోరుట్ల ఎంఐఎం కార్యాలయంలో అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, నాయకులు పులమలా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ అవార్డు అందుకున్న ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు ఇల్లియస్ కు శుభాకాంక్షలు తెలిపి పాఠశాలలో విద్యార్థులకు మంచి భోదన అందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం పార్టీ నాయకులు అబ్దుల్ వాజిద్, షేక్ మాజహర్,ముస్తాక్ , సురేష్ , అబ్దుల్ హాఫీజ్, ఫయాజ్, మున్నా సల్మాన్ ,సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కు తీర్చని మొక్కుబడి సహాయం!!

## రాజకీయ లబ్ధి కోసం పాకులాట!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి వారానికి ఒక్కరి ఇద్దరు చొప్పున మరణాలు సంభవిస్తున్నాయి, ఇది అదునుగా భావించి రాజకీయ పార్టీల నాయకులు చనిపోయిన కుటుంబాలకు మొక్కుబడిగా సహాయం చేసి ఓటు బ్యాంకు కోసం హైడ్రామా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి,



టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి, పార్టీల నాయకులు గ్రామంలో తమ రాజకీయ భవిష్యత్తు కోసం రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా చనిపోయిన పేద కుటుంబాలను 4000 వేలు, 5000 వేలు ఆర్థిక సాయం అందించి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, కల్వకోల్ గ్రామం అయినప్పటికీ అభివృద్ధిలో ముందంజలో ఉన్నప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఈ మధ్యకాలంలో వివిధ అనారోగ్య కారణాల వల్ల మరణిస్తున్నారు, ప్రభుత్వం ఆసరా పెన్షన్లు సకాలంలో అందించకపోవడం కన్నవారిని కాదనకుండా వృద్ధులను పట్టించుకోకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని ఎంతోమంది ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పటికీ గ్రామంలో ప్రజా



సమస్యలను ముందుచూపు లేకుండా ఆరోగ్యపరమైన విషయాలలో జాగ్రత్తలు, వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవల పట్ల అవగాహన లేకపోవడం మరి కొంతమంది ఆర్థికంగా



డబ్బులు లేక మధ్యలోనే ప్రాణాలు గాలికి వదిలిపెడుతున్నారు, ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజకీయ స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ఇటీవల చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజల డిమాండ్ చేస్తున్నారు, కేవలం ఎన్నికలు వస్తే చాలు చోటా మోట నాయకులు పదవుల కోసం శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఆ పూటకు ఏదో




ఒక రకంగా కొంతమంది నాయకులు ఆదుకున్నప్పటికీ అది కంటి తుడుపు చర్య గా ప్రజలు భావిస్తున్నారు, ఇప్పటికైనా వివిధ రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని శాశ్వతంగా ఆదుకోవాలని అలాంటి ఆలోచన చేయాలని కల్వకోల్ గ్రామంలో ప్రభుత్వ వైద్య ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు విద్యావంతులు, నిరుద్యోగ యువతీ యువకులు, డిమాండ్ చేస్తున్నారు,

# తంబాకు గుట్కా పాన్ మసాలా

## నోటి క్యాన్సర్ దంతాలు లేక ప్రజల అవస్థలు ముఖానికి మాస్క్ తీస్తే దుర్వాసన

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఇటీవల కాలంలో నోటి క్యాన్సర్ ప్రమాద భరితంగా తయారైంది ఎంతోమంది నోటి క్యాన్సర్ తో మరణాలు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు, చెప్పేది ఒకటి చేసేది ఒకటి, శ్రీరంగనీతులు, ఏమి తెలియకుండా సమాజపైన అవగాహన లేకుండా ఇటీవల నోటి క్యాన్సర్ గుట్కా, పాన్ మసాలా, తంబాకు, ప్రతినిత్యం బానిసగా వాడి చివరకు నోటి క్యాన్సర్ వచ్చిన మహాప్రబులు నీతి వాక్యాలు చెప్పుతూ ప్రజలను చైతన్య చేస్తున్నారు, ఆరోగ్య పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత



లేకపోయినప్పటికీ ఏమి తెలవకపోయినా తెలిసినట్టు నటిస్తూ, ప్రజలను తప్పుదో పట్టిస్తూ నోటి క్యాన్సర్ కు గురై ముఖానికి మాస్క్ పెట్టుకొని వనపర్తి లో తిరుగుతున్న వ్యక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంటువ్యాధిగా నోటి క్యాన్సర్ బాధితుల దగ్గర త్రాగిన నీళ్లు, ఆహారం, ఇతర ఏ వస్తువు కూడా ప్రజలు తీసుకోకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారులు ప్రకటించారు, నోటి క్యాన్సర్ వల్ల దంతాలు పూర్తిగా నశించి తినడానికి కూడా తిండి రాక అవమానంగా ఇతరులు చూడకుండా మాస్కు పెట్టుకొని దొంగ చాటున తింటుంటారని అలాంటి లక్షణాలు



కనిపిస్తాయని వైద్యులు తెలిపారు, ముఖ్యంగా చిన్నప్పటి నుంచి గుట్కా, పాన్ మసాలా, తంబాకు అలవాటు పడ్డ బాధితులకు నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం 100% ఉందని వైద్యులు తెలిపారు, దంతాల శుభ్రంగా చేయకపోవడం ఆరోగ్య పరిశుభ్రత లేకపోవడం అవగాహన లేకపోవడం వంటి అనేక సమస్యల వల్ల ఈ నోటి క్యాన్సర్ వస్తుందని వైద్యులు తెలిపారు, రొమ్ము క్యాన్సర్ , లివర్ క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్, అంటే ప్రమాదం, నోటి క్యాన్సర్ బాధితుల నోటి నుంచి దుర్వాసన వస్తుంది అందుకే మాస్క్ ధరిస్తారు అలాంటి వ్యక్తులను దూరం పెట్టాలని ప్రజలను వైద్యశాఖ పిలుపునిచ్చింది, అంతేకాక మద్యపానం ధూమపానం ఈ తెలంగాణ రాష్ట్రంలో భారత దేశంలో ఎక్కడైనా కూడా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే లిక్కర్ వైన్ షాపులు వల్ల ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ ఉద్యోగాల జీతం కోసం ప్రభుత్వమే అనుమతిస్తూ వైన్ షాపులను ,బెల్ట్ షాపులను, కలు దుకాణాలు, ప్రభుత్వ అనుమతితో నడుస్తున్నాయి, వీటిని నియంత్రించే అధికారం ఏ ప్రభుత్వానికి కూడా లేదు, ఒకవేళ ఉంటే ప్రభుత్వం సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, అంతేకాక ముఖ్యంగా తెలిసి తెలవక ప్రభుత్వం పైన ప్రజా సమస్యల పైన వార్తా కథనాలను అద్భుతంగా ప్రచురించి రాయడానికి చేతకాక ఏదో ఒకటి చేయాలని దానివల్ల గుర్తింపు వస్తుందని కొంతమంది పని కట్టుకొని పనికిమాలిన పనులు చేస్తున్నారని వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు స్పష్టంగా తెలుసు, తన వ్యక్తిత్వాన్ని తన చరిత్రను విస్మరించి తప్పుడు పని చేసుకుంటూ నిత్యం గడుపుకుంటున్న వ్యక్తులు కొంతమంది అయితే మరికొంతమంది తమ సొంత సంపాదన ఆస్తులు, ఆర్థిక స్వలంబన ఒంటి అంశాల పైన పనిచేస్తున్నారు, అలాంటి వ్యక్తులపైన ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రతి ఒక్కరూ అనుక్షణం గమనిస్తున్నారని ప్రజలు అంటున్నారు, ఒక్క రూపాయి జీతం రాకపోయినా 100 కిలోమీటర నుంచి వనపరికి



రాకపోకలు కొనసాగిస్తూ ప్రభుత్వ ఉద్యోగం చేసినట్లు తమ తమ కుటుంబాలను అమాయకంగా మోసం చేస్తున్నారు, చేసే పనులు తప్పుడు మాట్లాడే మాటలు నీతి మాటలు, అక్రమ ఫైనాన్స్, చదువులేదు, విజ్ఞానం లేదు, ఎందుకు కూడా సమాజంలో పనికి రాకపోయినా ఏదో ఒక అవతారం ఎత్తి దినదినం కాలం గడుపుకుంటున్నారు, ముఖ్యంగా నోటి క్యాన్సర్ బాధితులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తమ తమ సొంత విషయాలను మర్చిపోకుండా ఇతర వ్యక్తుల గురించి మాట్లాడడం మానుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు, ఏ పూటకా మాట ఏ పూట ఆ డ్రామా ఆడుతూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి,

# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ పా గా కె.శ్రీనివాసులు ని కొనసాగించాలి

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నేత కోట శివశంకర్ డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం వేదికగా సింగరేణి డైరెక్టర్ పా కార్యక్రమాలు జరగడం హైదరాబాద్ మీటింగ్ ఉన్నప్పుడు వివిధ దేశాలకు వేరే ప్రాంతాలకు వెళ్లడం సింగరేణి డైరెక్టర్ పాలకు సహజమని సింగరేణి డైరెక్టర్ విదేశాలకు వెళ్తున్నాడని నేపముతో డైరెక్టర్ పా పోస్టు వేరే డైరెక్టర్ కి ఇన్చార్జి ఇవ్వడం తర్వాత మెల్లగా పదవి నుంచి డైరెక్టర్ పా పదవి నుంచి మొత్తానికే కే శ్రీనివాసుల్ని తీసివేయడం మరియు అదే గతంలో జిఎం గా పని చేసినప్పుడు చిన్నచిన్న పొరపాట్లను విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో విచారణలు నిర్వహించి మొత్తానికే నిజాయితీగా ఉన్న కే శ్రీనివాసులు ని తన కులం మరియు తన నిజాయితీ తన ముక్కుసూటితనం తన పని విధానాన్ని నచ్చని కొంతమంది డైరెక్టర్ ఆపరేషన్ పోస్ట్ నుంచి కూడా తొలగించాలని మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఇక్కడ కులమతాలు చూడకూడదని మనిషి నిజాయితీని నిబద్ధతను మనిషి చేసే పనితనాన్ని చూడాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తుంది గతంలో చిన్న చిన్న పొరపాట్లు ఉన్నాయని కావాలని విజిలెన్స్ ఎంక్వయిరీ ల పేరుతో నిజమైన నిబద్ధత ఎంతో నిజాయితీ గల అధికారిని వేధించడం సరికాదని కే శ్రీనివాసులు డైరెక్టర్ పాగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఎంతో బాధ్యతాయుతంగా చాలా జాగ్రత్తగా పనులు నిర్వహిస్తున్నారని ప్రత్యక్షంగా మేము చూడడం జరిగిందని మేము రిప్రజెంటేషన్ ఇచ్చిన ప్రతి సమస్యపై విని కమిటీలు వేస్తున్నారు తప్ప ఎవరికి అనుకూలంగా చేయడం లేదని అనుకూలం చేయకపోయినా అన్యాయం మాత్రం చేయడం లేదని నిజ నిజాలు తెలుసుకొని చాలా జాగ్రత్తగా కంపెనీని ఎంతో అభివృద్ధి పదంలో నడిపించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారని ఒక సింగరేణి కార్మికుని బిడ్డగా సింగరేణి ప్రాంతంలో ఒక 20 సంవత్సరాలు విద్యార్థి ప్రజా ఉద్యమాలలో రాటు తేలిన కోట శివశంకర్ గా నిజ నిజాలు అందరి ముందు తెలియజేస్తున్నాము సింగరేణిలో గతంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి జోక్యం తప్ప ఎవరి జోక్యం ఉండేది కాదని గత కార్మిక సంఘాల నాయకులు కార్మికుల కోసం ప్రాణ త్యాగాలు చేసే వారు తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు తావు ఇచ్చేవారు కాదని యూనియన్ ల కోసం ప్రాణాలు అర్పించేవారు కానీ వ్యక్తిగత స్వార్థాలు పైరవీలు అసలు చేసేవారు కాదని ఉదాహరణకు శేషగిరిరావు , యూనియన్ కొమరయ్య తదితర మహానుభావులు సింగరేణి కార్మికులను కాపాడుతూనే సింగరేణిని బి ఎఫ్ ఆర్ నుంచి కాపాడిన గొప్ప చరిత్ర సింగరేణి యూనియన్లదని కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలలో కెసిఆర్ సింగరేణి వ్యవస్థను సింగరేణి డబ్బును కార్మికుల కష్టాన్ని దోచి వేరే ప్రాంతాలకు సింగరేణి కార్మిక ప్రాంతాలు కానీ వేరే ఏరియాలకు పెట్టడం జరిగిందని దానివల్ల సింగరేణి కార్మిక ప్రాంతాల అభివృద్ధి చెందకడం పోవడమే కాకుండా సింగరేణికి సింగరేణి కార్మికులకు ఎటువంటి సంబంధం లేని హరీష్ రావు నియోజకవర్గం సిద్దిపేట ఎంతో అభివృద్ధి



కావడానికి అందులో సింగరేణి నిధులతో అభివృద్ధి జరిగిందని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం వ్యతిరేకిస్తుందని అప్పుడు సింగరేణి ప్రాంతం తెలంగాణ ప్రాంతమని సింగరేణి ,సింగరేణి ఇతర ప్రాంతాల గొడవలు వస్తాయని తద్వారా సింగరేణి కార్మిక ప్రాంతాలు కార్మికులు కార్మిక కుటుంబాలు అన్యాయమైపోతాయని సింగరేణి ఇది ఒక ప్రత్యేక సంస్థగా పరిగణించాలని సింగరేణిలో గెలిచిన రికగ్నైజడ్ యూనియన్ ప్రాంతీయ యూనియన్లు వాళ్ళ రిప్రెజెంటేషన్లు వల్ల కార్మిక సమస్యలు తెలియజెప్పడానికి యూనియన్ నాయకులు ఉన్నారు అదేవిధంగా ప్రజల సమస్యలు చెప్పడానికి సింగరేణి ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజా సంఘాలు వివిధ కుల రాజకీయ పార్టీలు న్యాయంగా పోరాడే సంఘాలు ఉన్నాయి కాబట్టి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి తప్ప వ్యక్తిగతంగా ట్రాన్స్ఫర్లు వ్యక్తిగత ప్రయోజనాలకు వ్యక్తిగత పైరవీలకు మెడికల్ బోర్డులకు వ్యక్తిగత నాయకుల పైరవీలకు తావు ఇవ్వడం లేదని మేము చెప్పిన పనులు చేయడం లేదని వ్యక్తిగతంగా కక్ష పెట్టుకుని అతని కులాన్ని గతంలో ఆయనకు సంబంధం లేని పనులను సాకుగా చూపుతూ డైరెక్టర్ కె శ్రీనివాసులు ని మిగతా అధికారులను బలి చేయొద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది తెలంగాణలో ఉప ముఖ్యమంత్రి ఎంతో పట్టుదలతో ఎంతో ముందు చూపుతో ప్రత్యేకమైన నిబద్ధతతో ఆర్థిక వ్యవస్థను ఎనర్జీ డిపార్ట్మెంట్ను సింగరేణిని వ్యవస్థను మొత్తం మంచిగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని సింగరేణిని ఒక బొగ్గు తీయడంతో పరిమితం కాకుండా మిగతా ఖనిజ సంపదలను వెలికితీయడంతో పాటు మినరల్స్ మరియు ఎనర్జీ ప్రకృతి పరంగా దొరికే వనరులను ముఖ్యంగా సోలార్ తదితర రంగాలలో సింగరేణిని భాగస్వామ్యం చేయడంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలంగాణను సింగరేణి తో పాటు అన్ని రంగాలలో తెలంగాణను అభివృద్ధి చేయడంలో కంకణం కట్టుకున్నారు అలా అధికారులను కూడా పనిచేసే విధంగా అధికారులను తయారు చేయడానికి బట్టి గారు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ సింగరేణి వ్యవస్థ బాగుపడాలంటే వ్యక్తిగత పైరవీలకు వ్యక్తిగత ప్రయోజనాలకు వ్యక్తిగత ట్రాన్స్ఫర్లకు వ్యక్తిగత పనులకు తావు లేకుండా పాలసీ మేటర్లు కార్మిక ప్రాంతాల అభివృద్ధి కార్మికుల అభివృద్ధి కార్మికులు నివసించే ప్రాంతాలు అభివృద్ధి తాగునీరు విద్య మౌలిక సదుపాయాల అంశాలపై ప్రతి ఒక్కరు డైరెక్టర్లకు చైర్మన్ లకు విన్నవించాలి తప్ప చైర్మన్లు డైరెక్టర్లు తెలుసు అని వ్యక్తిగత పైరవీలకు డైరెక్టర్ పా గారు మాకు వ్యక్తిగతంగా పనిచేయడం లేదు అని అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని తమకు అనుకూలమైన పనులు చేయడం లేదని వ్యక్తిగత కక్ష పెట్టుకొని అతనిని పదవి నుంచి తొలగించడం యావత్ సింగరేణికే నష్టమని దానివల్ల సింగరేణి సమస్త చాలా నష్టాలలో పోవడమే కాకుండా ప్రతి ఒక్కరూ ఏది అడిగితే అది చేయాల్సివస్తే సింగరేణి అధికారులు ఎమ్మెల్యేలను ఎంపీల లెటర్లను అడ్డుపెట్టుకొని వ్యక్తిగతంగా ఒక్క ఎమ్మెల్యే ఒక రికమండేషన్ చేస్తే ఆ ఎమ్మెల్యేల లేటర్లను ఆధారంగా చేసుకుంటూ కిందిస్థాయి జిఎంలు మిగతా అధికారులు 100 పైరవీలు తయారు చేసుకొని ఎమ్మెల్యేల లెటర్లు రిఫరెన్స్ గా చూపుతూ లంచాలు తీసుకొని అధికారులు చాలా అన్యాయాలు చేస్తున్నారని గతంలో అధికారులు అలా లాభపడ్డారని దయచేసి వ్యక్తిగత స్వార్థాలకు వ్యక్తిగత ప్రయోజనాలకు వ్యక్తిగతంగా డబ్బులకు సింగరేణి చైర్మన్ సింగరేణి డైరెక్టర్ పా చేయడం లేదని డైరెక్టర్ పదవి నుంచి ఎలాగైనా తొలగించాలని ఎమ్మెల్యేలు ఎంపీలు రాజకీయ నాయకులు కుట్ర పన్నితే సింగరేణి సంస్థ మూసుకునే పరిస్థితి వస్తుందని అప్పుడు యావత్ తెలంగాణ రాష్ట్రానికే కాక భారతదేశానికే నష్టం వస్తుందని దయచేసి వ్యక్తిగత ప్రయోజనాలకు స్వార్థాలకు సింగరేణి సంస్థను సింగరేణి అధికారులను సింగరేణి సంస్థ చైర్మన్ ను డైరెక్టర్ ను బలి చేయొద్దని కులాలను మతాలను డైరెక్టర్ పా కే శ్రీనివాసులు కి అంటగట్టొద్దని దయచేసి ఒక నిజాయితీ నిబద్ధత గల అధికారి డైరెక్టర్ పా గా కే శ్రీనివాసులు ని కొనసాగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి యావత్ ప్రజలకు తెలంగాణ ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రజాప్రతినిధులకు ఎంపీలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## అవార్డ్ గ్రహీతను సన్మానించిన జిల్లెళ్ళ చిన్నారెడ్డి



నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెళ్ల చిన్నారెడ్డి వనపర్తిలోని ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ముప్పై అయిదు సంవత్సరాలుగా విద్యాశాఖకు శంకర్ గౌడ్ చక్కటి సేవలందించడమేగాక సమాజ సేవలోనూ ముందుంటున్నారని కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్,మాజీ ఎంపీటీసీ ఎల్లాస్వామి,నాయకులు రాములు యాదవ్,అశోక్ రెడ్డి, వేణాచారి,రేడియంట్ స్కూల్ అధినేత దేశ్ రాములు,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశానుసారం

### నిమజ్జనం రోజున అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీట్లు తెరుస్తాం





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లొ సర్కిల్ పరిధిలో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై రౌడీ షీట్లు తెరుస్తాం. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా రౌడీ షీటర్లు, ఆటంకం కలిగించే వారితో పాటు డీ జె నిర్వాహకులను తహశీల్దార్ ల ఎదుట బైండో వర్ చేయడం జరిగింది. మెట్ పల్లి లో 96మందిని, మల్లాపూర్ లో 42మంది, ఇబ్రహీంపట్నం లో 37మందిని బైండో వేర్ చేశాం. కొత్తగా ఎవరైనా నిమజ్జనం రోజున అల్లర్లు చేసి ఆటంకం కలిగిస్తే వారిపై కూడా రౌడీ షీట్లు తెరుస్తాం. రౌడీ షీట్ల తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రశాంతంగా జరుపుకోవాలి. నిమజ్జనం మధ్యాహ్నం 12గంటల నుంచి మొదలు పెట్టి రాత్రి 11గంటల లోపు ముగించాలి. డీ జె నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ సౌండ్ బాక్సలు ఇవ్వవద్దు. ఒకవేళ ఇస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు పెడతాం. అలాగే మద్యం షాపులు మూసివేయాలి. నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో కూడా ఎక్కడైనా మద్యం అమ్మితే తీవ్ర మైన చర్యలు ఉంటాయి. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి అందరూ పోలీసులకు సహకరించాలని కోరుతున్నాం. దాదాపుగా ఒక వంద సీసీ కెమెరాలు అమర్చబడినవి, 150 మంది పోలీసులు మరొక 50 మంది స్పెషల్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు మరియు ట్రాఫిక్ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉండబడును అయ్యప్ప గుడి వద్ద నుండి పాత బస్టాండ్ మీదుగా వట్టివాగు వరకు వన్ వే ట్రాఫిక్ ఉండబడును మరియు నిమజ్జనం దగ్గర ఇరువైపులా భారీ కేడ్లు అమర్చబడును, ట్రాఫిక్ పోలీసులు చెప్పిన విధంగా ప్రజలు సంయమనం పాటించి ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది కలగకుండా సహకరించగలరు మరియు నిమజ్జనం జరుగు సమయంలో రోడ్డుకు నిమజ్జనం మొదలగు స్థలం నుండి నిమజ్జనం జరిగే స్థలం వరకు ఇరువైపులా షాపులను మూసివేయాలని వ్యాపారస్తులను కోరడమైనది. ఇట్టి బందోబస్తు మెట్పల్లి డి.ఎస్.పి శ్రీ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరుపబడును. సి ఐ.. నిరంజన్ రెడ్డి

## పౌర హక్కుల సంఘం,నాయకులను వెంటనే విడుదల చేయాలి

### ప్రభుత్వం మారిన పాలన తీరు మారటం లేదనటానికి , బూటకపు ఎన్కౌంటర్లు ,అక్రమ నిర్బంధాలే నిదర్శనమని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, అన్నారు





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గడ్డం వెంకట్రామయ్య, విజ్ఞాన కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా





కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ, కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి, తదితర 11 మంది హక్కుల సంఘం నాయకుల్ని మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించి.ప్రజాపాలన అంటూ పౌరహక్కుల రక్షణను ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆహామీలను తుంగలో తొక్కుతూ నిజనిర్ధారణకు వెళ్లుతున వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టడమే అవుతుందన్నారు.నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలని, కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసులు పక్కా పథకం ప్రకారం కాల్చి చంపడం వల్లనే నిజనిర్ధారణ బృందాన్ని, పత్రికల వారిని అనుమతించ కుండా, బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బంధాన్ని అశ్వాపురం పోలీ సు స్టేషన్లో నిర్బంధించారని అన్నారు.నిజనిర్ధారణ బృందాన్ని విడుదల చేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, వాస్తవాలను తెలుసుకొనుటకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారినా పాలన తీరు మారటం లేదనటానికి బూటకపు ఎన్ కౌంటర్లు,అక్రమ నిర్బందాలే నిదర్శనమన్నారు. ఈసమావేశంలో బయ్యారం మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం,పార్టీ గ్రామ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య,కోనూరి యుగందర్,ఎనుగుల మురళీ, నిడికొండ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి ఫలితంగా సింగరేణి హెడ్ ఆఫీసులో క్యాంటీన్ పునర్ ప్రారంభం

### ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ కార్యదర్శి ఎస్వీ. రమణమూర్తి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీసు క్యాంటీన్ నందు మధ్యాహ్న భోజన సౌకర్యం లేక ఉద్యోగస్తులు చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఈ విషయం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి చొరవ తీసుకొని జి.ఎం (పర్సనల్) వెల్ఫేర్ తో చర్చించి తిరిగి హెడ్ ఆఫీసు క్యాంటీన్ నందు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కృషి చేయడం వలన ఈ నెల 17వ తారీఖు నుండి క్యాంటీన్ నందు నాణ్యమైన ఆహార పదార్థాల సౌకర్యాన్ని తిరిగి కల్పిస్తామని జి. ఎం. (పర్సనల్) వెల్ఫేర్ హామీ ఇవ్వడం సంతోష దాయకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కావున హెడ్ ఆఫీసు ఉద్యోగస్తులంధరు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం. సౌమ్య, ప్రణయ్, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

### డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్" ను ప్రారంభించిన. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ,బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ.2,61,62,175/-(రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్భై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తో పాటు పాల్గొన్న అధికారులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు,శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి!!

### డీజే సౌండ్ , మద్యం నిషేధం!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాలలో వనపర్తి జిల్లా కేంద్రంలో గణేష్ ఉత్సవాలను ఊరేగింపును ప్రశాంతంగా నిర్వహించాలని భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలని వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పట్టణ ఎస్ఐ జయన్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు, శనివారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసుల సూచనలను సలహాలను తప్పకుండా భక్తులు గణేష్ మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు, ఉదయం 11 గంటలకే పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఊరేగింపును ప్రారంభించి రాత్రి 10 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేయాలని వినాయకుల నిమజ్జనం కోసం వనపర్తి సర్కిల్ పరిధిలో జిల్లా కేంద్రంలో చెరువులు కుంటల దగ్గర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని సీఐ నాగభూషణరావు తెలిపారు, గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినచో చట్టపరమైన చర్యలు ఉంటాయని సెక్షన్ 163 తో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు, ఊరేగింపు సందర్భంగా ఇతర మతాలకు చెందిన ప్రార్థన స్థలాలు మసీదుల దగ్గర రెచ్చగొట్టే చర్యలు చేయకుండా ఎలాంటి అనంతరాలు సృష్టించకుండా వినాయకులను ఊరేగింపు నిర్వహించాలని సూచించారు, అంతేకాక ఇతర వ్యక్తుల పైన నీళ్లు ఇతర రంగులు బలవంతంగా చల్లడం వస్తువులు వేయడం చేయరాదని అన్నారు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మానుకోవాలని విగ్రహాలు ఊరేగింపు నిర్వహిస్తున్న సందర్భంగా ఒక విగ్రహం మరొక విగ్రహం పోటీపడుతూ గొడవలు చేయకుండా అల్లర్లను సృష్టించకుండా ఎక్కువసేపు సమయం కేటాయించకుండా సాఫీగా విగ్రహాలను తరలించాలని సిఐ కోరారు, అంతేకాక గణేష్ ఊరేగింపు సందర్భంగా ఎలాంటి డీజే సౌండ్లు, మద్యమం సేవించడం, బాణా సంచాలు టపాకాయలు కాల్చడం పూర్తిగా నిషేధించడం జరిగిందని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, టౌన్ ఎస్ఐ జయన్న అన్నారు, ప్రతి ఒక చెరువు దగ్గర కుంటల దగ్గర చిన్న పిల్లలను దగ్గరికి రాకుండా కేవలం నిమజ్జనం చేసే సమయంలో కమిటీ సభ్యులు మాత్రమే నిమజ్జనం చేయాలని చెరువుల దగ్గర కుంటల దగ్గర ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ విగ్రహాలను ఊరేగించడానికి ఉపయోగించే వాహనాలు కండిషన్లో ఉండాలని డ్రైవర్లకు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని సిఐ కోరారు, గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసులు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తారని పోలీసులకు భక్తులు గణేష్ మండపాల కమిటీ సభ్యులు ప్రజలు సహకరించాలని కోరారు, గణేష్ నిమజ్జనం సందర్భంగా అనుమానితులపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టడం జరుగుతుందని ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, ఊరేగింపు సందర్భంగా కరెంట్ వైర్లు, విద్యుత్ స్తంభాలు వంటి ప్రమాదకరమైన వాటి పట్ల జాగ్రత్త ఉండాలని ప్రమాదాలు జరగకుండా ముందుచూపుతో ముందుకు నడవాలని విజ్ఞప్తి చేశారు, ప్రమాదకరమైన వస్తువులను గణేష్ నిమజ్జనం రోజు ఊరేగింపులో ఉపయోగించడం కూడా చేయరాదని ఎవరైనా చట్టానికి లోబడి పనిచేయాలని లేనియెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు,

## గార్ల మండల కేంద్రంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన

### స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీ.హెచ్. సీ



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, టేరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ, సుశ్రుత ఫౌండేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం





ముల్కనూరు గార్ల మండలం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఎదురుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 650 కు పైగా రోగులు వైద్య శిబిరములో చూపించుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ వారు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం గార్ల వారు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్, జనరల్ ఫిజిషియన్, ఎంఎస్ సర్జికల్, దంత వైద్యులు ఈ మెగా వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స, ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, గైనకాలజి, పీడియాట్రీక్, డెంటల్, కంటి, ఆయూష్ డాక్టర్ లచే పరిక్షలు చేసి, వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు అయి, వారి యొక్క రోగ నివారణ కోసం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను సందర్శించి, తమ



ఆరోగ్య పరిస్థితులను చూపించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య



లయన్ కంటి హాస్పిటల్ స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవ ట్రస్ట్, టేరాడేటా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో టీబీ ఉన్న రోగులకు



ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్స్, గత కొద్ది రోజుల క్రితం వచ్చిన వరదలకి గార్ల మండలం అతలాకుతలమైన విషయం తెలిసిందే. వరద బాధితులకి, మండలంలోని పేద ప్రజలకు నిత్యవసర సరుకులు 250 మందికి పంపిణీ చేశారు. గార్ల మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ రోయూర్రు సురేష్, డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, డిఎంహెచ్ఓ మురళీధర్, డాక్టర్ రాజకుమార్ జాదవ్, జిల్లా సూపరిడెంట్ భూక్యా వెంకట్రాములు, టేరాడేటా గణేష్, జానహిత చారిట్రబుల్ ట్రస్ట్ ఎస్ ఎన్ మూర్తి, గార్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, ఆశ, ఏఎన్ఎం నర్సులు, గార్ల మండల నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా జరపాలని అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం.





భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : విద్యుత్ కేంద్రాలకు కొరత లేకుండా నిరంతరాయ బొగ్గు సరఫరా కొనసాగిద్దాం. రోజుకు రెండు లక్షల టన్నులూ తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని ,ఓసి గనుల్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించాలి.అవసరమైతే అదనపు పంపులు వినియోగించండి అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లకు చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ ఆదేశం. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి బొగ్గు కొరత లేకుండా బొగ్గు సరఫరా చేయాలని, దీనికోసం రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, అదే పరిమాణంలో బొగ్గు రవాణా జరపాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అన్ని ఏరియాల్లో జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం (14-09-2024) ఉదయం ఆయన అన్ని ఏరియాల జీ.ఎం.లతో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఏరియా ఉత్పత్తిని సమీక్షించారు. భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా నిలువు ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రోజుకి కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సిన బాధ్యత కలిగి ఉందని పేర్కొంటూ ఉద్యోగులు, అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అంకితభావంతో పనిచేయాలని, రక్షణతో ఉత్పత్తులు సాధించాలని పిలుపునిచ్చారు. వర్షాల వల్ల గత మూడు నెలల్లో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం లోని వి.కె.ఓ.సి. కి తొలి దశ అటవీ అనుమతులు లభించినందున రానున్న రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏరియాల్లో జనరల్ మేనేజర్లు సూచించిన వాటిపై ఆయన అప్పటికప్పుడు డైరెక్టర్లతో చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంకా సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం.), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పిపి అండ్ పా), జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జీ. ఎం. (సి.పి.పి.) జక్కం రమేష్ ఇంకా వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# బైకులు దొంగలిస్తున్న వ్యక్తి అరెస్ట్





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): జల్సాలకు అలవాటు పడి వాహనాలు చోరీ చేస్తున్న ఒక దొంగను పోలీసులు పట్టుకొని రిమాండ్కు తరలించారు. మెదక్ జిల్లా శివంపేట పోలీస్ స్టేషన్లో శనివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. నమ్మదగిన సమాచారంతో శివంపేట పోలీసులు మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని రూపుల తండా కు చెందిన జర్పుల మోహన్ అనే 27 సంవత్సరాల వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో చోరీ విషయం బయటపడింది, ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి నరసాపూర్ మండలం రెడ్డిపల్లికి చెందిన నరేష్ అనే యువకుడికి తక్కువ ధరకు వాహనాల అమ్ముతారని. ఎస్పీ తెలిపారు వీరు ఇరువురి నుండి 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇరువురిని రిమాండ్ తరలించినట్లు ఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు 6,10,000 ఉంటుందని అన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన డిఎస్పి వెంకటరెడ్డి, తూప్రాన్ సిఐ కృష్ణ, ఎస్సై మహిపాల్ రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బందిని అభినందించారు



## నేడు బాబూనాయక్ తండాలో మెగా వైద్య శిబిరం

### మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

### డాక్టర్ దారావత్ రెడ్డి నాయక్



మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): శ్రీ సత్య లయన్స్ ఐ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, శ్రీ సీతారామ్ మెమోరియల్ హాస్పిటల్, శ్రీ విజయ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని బాబునాయక్ తండ, సాక్రియ తండా, పత్తిపాక, వినాయక తండా, మంగళి కాలనీ, వెంకటేశ్వర బజార్, మానుకోట టౌన్ ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి పరీక్షలు,చిన్న పిల్లల వైద్యులు మెడికల్ క్యాంపు ఎండీ జనరల్ డాక్టర్స్ చే బాబునాయక్ తండా ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రజలందరూ పెద్ద సంఖ్యలో వచ్చి, శ్రీ సత్య లయన్స్ ఐ హాస్పిటల్, శ్రీ విజయ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వారు నిర్వహించే మెడికల్ క్యాంపు, ఉచిత కంటి పరీక్ష నిర్వహిస్తున్నా ఈ మెడికల్ క్యాంప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, విజయవంతం చేయగలరు అని డాక్టర్ రెడ్డి నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి

టేకులపల్లి(గౌతమ్ న్యూస్): కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు, సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితరులను మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని ఖండించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి భూక్య హర్జయ్య నాయక్ , నోముల భానుచందర్ అన్నారు. నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా చేయడమే.నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలని కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసు లు పక్కాపథకం ప్రకారం కాల్చి చంప డం వల్ల నిజనిర్ధారణ బృందాన్ని పత్రికల వారిని అనుమతించకుండా బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బంధాన్ని అశ్వాపురం పోలీ సు స్టేషన్ లో నిర్బంధించారని నిజనిర్ధారణ బృందాన్ని విడుదలచేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి వాస్తవాలను తెలుసు కొనుటకు అనుమతించాలి. అడ్డుకోవడం అంటే తమ నేరాన్ని అంగీకరించడమేఅని అన్నారు

## హైందవ సమాజం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలో హైందవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో దార ఇందు భారతి పాల్గొని మాట్లాడుతూ ఏదైతే పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్స్ బోర్డు సవరణ బిల్లు పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం మానుకోట పట్టణంలో జరిగిన సంఘటన విషయమై హైందవ సోదరులు ఏమరాపాటుతో ఉంటే నిన్న జరిగిన మాదిరి మరో సంఘటన జరుగుతుంది. శుక్రవారం బార్బర్ షాప్ కు ఎస్కె పాషా అనే వ్యక్తి వచ్చి బార్బర్ షాప్ యజమాని యొక్క సెల్లు తీసుకొని ఆయన అంగీకారం లేకుండా వక్స్ బోర్డ్ సవర్ణ చట్టం వ్యతిరేకంగా ఈమెయిల్ పంపడం జరిగింది. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో బార్బర్ షాప్ యజమాని అయిన కొలిపాక సతీష్ కంప్లైంట్ ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా మేము పోలీస్ శాఖ వారికి విజ్ఞప్తి చేసేది ఏమనగా ఎస్కె పాషా యొక్క వెనక ఏదైనా ఆర్గనైజేషన్ ఉన్నదా లేక ఏదైనా ముఠాగా ఏర్పడి ఇలా చేస్తున్నారా అనేది వెలికి తీయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో హైందవ సోదరులు కొలిపాక సతీష్, మల్లం యశ్వంత్, కొండ్లె బద్రీనాథ్, మోసంగి మురళి, దుగ్గి సంపత్, మార్కపురి శ్రావణ్, సట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రతి కాలనీలో స్వచ్ఛంద సంస్థలు గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో దేదీప్యమానంగా కొనసాగుతుండగా గత కొన్ని రోజుల నుండి అన్ని ప్రాంతాలలో గణేష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు దేదీప్యమానంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమేనా అంబికా కాంప్లెక్స్ మానుకోట స్టేషన్ ఏరియా ప్రాంతాలలో టైలర్ స్ట్రీట్ నందు టైలర్స్ మరియు ఓనర్స్ అలాగే వివిధ వ్యాపార వర్తక సంఘ బాధ్యుల ఆధ్వర్యంలో సుమారు 4,000 మందికి స్వామి వారి పేరు మీద అన్నప్రసాద విత్తరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధ్యులు బోనగిరి గిరిధర్ గుప్తా నాగేశ్వరరావు గుప్తా మాట్లాడుతూ గడిచిన ఏడు రోజుల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు నేడు అందరికీ అన్న ప్రసాద విత్తనాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ప్రజలందరి పైన స్వామి వారి దీవెనలు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు అన్నారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో టైలర్స్ బాధ్యులు, ఓనర్స్ బాధ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య వ్యాపారస్తులు, తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్-నగదు స్వాధీనం!!

## వనపర్తి సిఐ వెల్లడి!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని రేవల్లి మండలం కొంకల పల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు తమ ఇంటికి తాళాలు వేసి చారకొండ మల్లన్న గుడికి వెళ్లిన సందర్భంలో ఇల్లు తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 30 వేల రూపాయలను దోపిడీ చేసిన సంఘటనలో నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రేవల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కొండూరు రాము తెలిపారు, శనివారం వనపర్తి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు, నాగపూర్ గ్రామానికి చెందిన కుడికిల్ల వెంకటేష్ అనే వ్యక్తి కొంకలపల్లి గ్రామానికి చెందిన బోయ వెంకటేష్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఘటన పైన రేవల్లి పోలీస్ స్టేషన్లో బాధితుడు బోయ వెంకటేష్ ఫిర్యాదు చేశారని ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్న సందర్భంలో నేరస్థుడు కుడికిల్ల మల్లేష్ కొంకలపల్లి బస్టాండ్ లో ఉన్న సీసీ కెమెరాలను బండరాయిపాకుల బస్టాండ్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా అనుమానస్పదంగా కనిపించడంతో అతని గుర్తించి అరెస్టు చేసి విచారించగా నేరని ఒప్పుకున్నాడని సీఐ నాగభూషణరావు, ఎస్సై కొండూరు రాము తెలిపారు, ఈ కేసులో నేరస్తుడుగా ఉన్న కుడికిల్ల మల్లేష్ గతంలో కూడా 2019 సంవత్సరంలో అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడినట్లు జైలు శిక్ష అనుభవించి వచ్చాడని సిఐ తెలిపారు, ఒక నెల రోజుల క్రితం శానాయిపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 70 వేల రూపాయలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడని ఇట్టి కేసుల్లో నేరస్తుని దగ్గర 23,500 రూపాయలు శానాయిపల్లి దొంగతనం కేసులో 20వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ నాగభూషణరావు , రేవల్లి ఎస్ఐ కొండూరు రాము తెలిపారు, దొంగతనాలకు పాల్పడిన కేసును చేదించిన సీఐ నాగభూషణం రావును, రేవల్లి ఎస్ఐ కొండూరు రామును జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఏ ఎస్ పి రామ్ దాస్ తేజావత్ అభినందిస్తూ త్వరలో రివార్డు కూడా అందజేస్తున్నట్లు చెప్పారు, ముఖ్యంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దొంగతనాలు ,దోపిడీలు, హత్యలు అత్యాచారాలు, అరికట్టడానికి ఎంతో సులభంగా ఉంటుందని ఈ విషయాన్ని గ్రామాలలోని రాజకీయ పార్టీల నాయకులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని శాంతిభద్రతలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు,

## ఏకదంతుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

### గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో శుక్రవారంగా గణపతి పండుగ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకదంతుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. సమ్మయ్య గౌడ్మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పండుగగా జరుపుకోనే పండగ గణపతి నవరాత్రి ఉత్సవాల పండుగ అని, తాళ్లపూసపల్లి గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అయురారొగ్యాలతో సిరి సంపదలతో సంపన్నులు కావాలని ఈ యొక్క గణనాథుని వేడుకుంటున్నారు అని చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. ఇంకా నాకు గణనాథుని సేవలో పాలుపంచుకునే ఇంత గొప్పటి అవకాశాన్నీ కల్పించిన తాళ్లపూసపల్లి అంబేద్కర్ యువజన సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు, నరేటి కొమురయ్య, సీనియర్ నాయకులు రాచర్ల రాములు, పెటేరు వెంకన్న, ఉప్పలయ్య, కాలేరు వెంకన్న, మంద శ్రీనివాస్ గౌడ్, బండారి సత్యనారాయణ, శీలం యకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు, యూత్ నాయకులు, శ్రీనివాస్, వల్లాల రాజేందర్గౌడ్, అనిల్, శ్రావణ్ గౌడ్, వంశీ, సురేందర్, హైదర్, మునేష్, శ్రీనివాస్, రవికుమార్, అంబేద్కర్ యూత్ నాయకులు బారతల రవి, నగేష్, ప్రశాంత్, ప్రవీణ్, యకాన్న, సందీప్, సనత్, వెంకటేష్, బబ్లూ, డేవిడ్, మహిళలు, పాల్గొన్నారు.



## ఆర్ఎంపీలపై అక్రమ దాడులు ఆపాలి

### లంబాడీల ఐక్య వేదిక స్టేట్ కోఆర్డినేటర్ -ధరావత్ వీరస్వామి నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య పరంగా సమస్య వచ్చిన ప్రజలకు చేదోడు వాదోడుగా ప్రథమ చికిత్స సేవలను అందిస్తున్న ఆర్ ఎంపీ, పీఎంపీలపై సంబంధిత అధికారుల దాడులను తక్షణమే ఆపలని లంబాడీల ఐక్య వేదిక స్టేట్ కోఆర్డినేటర్ ధరావత్ వీరస్వామి నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రథమ చికిత్సలో భాగంగా అందుబాటులో ఉండే ఆర్ఎంపి, పీఎంపీలపై ప్రభుత్వ వైద్య శాఖ ఎప్పుడు చిన్న చూడకూడదని, వారికంటూ గ్రామాలలో ప్రథమ స్థానాన్ని కల్పించాలని ఆయన అన్నారు.

## ఏచూరి భౌతిక గాయానికి న్యూఢిల్లీలో నివాళులర్పించిన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం నాయకత్వం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సిపిఎం జాతీయ కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి కి న్యూఢిల్లీ సిపిఎం కేంద్ర కార్యాలయంలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకత్వం నివాళులు అర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ,లిక్కి బాలరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు బి వీరభద్రం కాలంగి హరికృష్ణ మరియు జునుమాల వంశీ లు ఉన్నారు.

## పతకాల సాధనలో బయ్యారం ఏకలవ్య గురుకుల క్రీడాకారులు

### ప్రిన్సిపాల్ అశోక్



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా స్థాయి అథ్లేటిక్స్ పోటీలలో బయ్యారం మండలంలోని నామాలపాడు పంచాయతీ పరిధిలోని ఏకలవ్య గురుకుల క్రీడాకారిణిలు అండర్ 14,17,18 2024 సంవత్సరంలో వివిధ అథ్లెటిక్స్ ఈవెంట్స్ లలో పాల్గొని బంగారు పతకాలు.10, కాస్య పతకాలు.08 సిల్వర్. 05 పతకాలు కైవసం చేసుకున్నారు వీరు ఈ స్థాయికి రావడానికి కోచ్ ఆర్.అనిల్ నీ ప్రిన్సిపాల్ అశోక్,, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ.ధనరాజ్, అధ్యాపక బృందం విద్యార్థినీలకు అభినందించారు. ప్రిన్సిపాల్ క్రీడాకారులను. అందరినీ కళాశాలలో సన్మానించినట్లు తెలిపారు.

## వరదలతో ప్రాణనష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ ఎస్పీ తీసుకున్న చర్యలు భేష్

### జిల్లా అధికార యంత్రాంగం స్పందించినతీరు అభినందనీయం.

### ఇదే స్పూర్తితో ప్రజలకు మరింత సేవలు అందించాలి.

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రం స్పందించినతీరు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ గతవారంలో కురిసిన వర్షాలకు ద్వాంసమైన ప్రధాన, అంతర్గత రోడ్లు, కల్వర్టులు, చెరువులు యుద్ధప్రాతిపదికన పునరుద్దరించడంలో, మండల స్థాయి అధికారులను, వివిధ శాఖల జిల్లా అధికారులను అప్రమత్తం చేయడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సఫలమయ్యారని, కొద్దిరోజుల్లోనే పరిస్థితిని యధాస్థితికి తీసుకురావడంలో కృషి చేశారన్నారు. పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామం రెండుసార్లు ముంపుకుగురై గ్రామీణ ప్రజలు జలదిగ్బంధంలో చిక్కున్న పరిస్థితిలో జిల్లా కలెక్టర్ జితేష్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం, సమన్వయంతో అధికార యంత్రాంగం పనిచేయడంవల్లే నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న జాగ్రత్తలు ప్రజలకు మేలు చేశాయని, ఇదే స్పూర్తితో భవిష్యత్తులో తమ సేవలను కొనసాగిచాలని కూనంనేని ఆకాంక్షించారు.

## 10 వ వార్డులో గ్యాస్ సబ్సిడీ ధ్రువపత్రాల పంపిణీ

### 6 గ్యారంటీల పెండింగ్ పథకాలను అమలు చేయాలి.

### 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలల్లో భాగంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములో ఉన్నటువంటి 500 రూపాయలతో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథనికి సంబంధించిన ధ్రువపత్రాల పంపిణీని 10వ వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రారంభించారు. శనివారం స్థానిక పదో వార్డులో ధ్రువపత్రాల పంపిణీ ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలు పథకం ప్రజలు సంతోషించదగ్గ విషయమైనప్పటికీ గ్యాస్ సబ్సిడీ ,200 యూనిట్ల లోపు కరెంటు ఫ్రీ సబ్సిడీ అందరికీ సక్రమంగా పడేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములలో మిగతా స్కీములైన రేషన్ కార్డులు, వృద్ధాప్య ,వితంతు, వికలాంగుల పెన్షన్స్ ,అంబేద్కర్ అభయహస్తం, ప్రతి ఇంట్లో ఒక మహిళకు 2500రూ .. గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రజలకు అందుబాటులో వచ్చేటట్టు చర్యలు చేపట్టాలని మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు భాను జానకి మేడిపల్లి కవిత,బొంతు కుశలన , ఖాజా మూవీనిద్దీన్, తమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా గణనాథుడు అన్నప్రసాద వితరణ





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో రంగాపురం నాభి శిల, గాంధీ సెంటర్, మల్లికార్జున నగర్, శ్రీనివాస నగర్ లలో గణనాథుని నవరాత్రులలో భాగంగా శనివారం మహా అన్నదాన ప్రసాద వితరణ ఆయా గణేష్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గణనాథుడి పూజ కార్యక్రమాలు నిర్వహించి తదనంతరం భక్తుల విరాళాలతో మహా అన్నదాన కార్యక్రమం కమిటీ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో బయ్యారం పోలీస్ శాఖ నుండి సీఐ బి రవికుమార్ ఎస్సై తిరుపతి లు పాల్గొని వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నిమ్స్‌లో ఈనెల 22 నుంచి ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు!!



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి వైద్యులు శుభవార్త చెప్పారు. ఈ మధ్యకాలంలో చాలా మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అయితే, అందులో కొందరికి వైద్యం చేయించుకునే స్తోమత ఉంటుంది. మరికొందరికి ఉండకపోవచ్చు. అటువంటి రోగులు కేవలం మందుల మీద కాలం వెల్లదీస్తుంటారు. అటువంటి వారిని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేయడానికి నిమ్స్ వైద్యులు ముందుకువచ్చారు. నగరంలోని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్‌లో ఈ నెల 22 నుండి 28 వరకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు యూకే వైద్యుల బృందం ప్రకటించింది. ప్రతిఏడాది విదేశాలకు చెందిన కొందరు వైద్యులు ఇలా ఉచితంగా వైద్యం, శస్త్రచికిత్సలు చేసేందుకు ముందుకు వస్తుంటారు. ఈ క్రమంలోనే గుండెకు రంధ్రం, ఇతర హార్ట్ సమస్యలతో బాధపడుతున్న వాళ్లకు వైద్య సేవలు అందించనున్నట్లు నిమ్స్ మేనేజ్మెంట్ ప్రకటించింది. వివరాలకు నిమ్స్‌లోని కార్డియో థొరాసిక్ వైద్యులను సంప్రదించాలని నిమ్స్ సంచాలకులు బీరప్ప వెల్లడించారు.

## "రాత్రులు నిద్ర పోలేదు"..
## నిరసన తెలుపుతున్న వైద్యుల వద్దకే సీఎం మమతా బెనర్జీ..



**న్యూఢిల్లీ,:** కోల్‌కతా వైద్యురాలి ఘటన పశ్చిమ బెంగాల్ సర్కార్, సీఎం మమతా బెనర్జీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆర్ జీ కర్ మెడికల్ కాలేజ్‌లో 31 ఏళ్ల ట్రైనీ పీజీ వైద్యురాలిపై అత్యంత దారుణంగా అత్యాచారం, హత్య జరిగిన విషయం తెలిసిందే.ఈ ఘటన యావత్ దేశంలో నిరసనలకు కారణమైంది. బెంగాల్‌లో ఇప్పటికీ బాధితురాలికి న్యాయం జరగాలని డాక్టర్లు నిరసన తెలుపుతూనే ఉన్నారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో సమావేశానికి డాక్టర్లు ఎవరూ హాజరుకాలేదు. ఇదిలా ఉంటే, తాజాగా శనివారం మమతా బెనర్జీనే డాక్టర్లు నిరసన తెలుపుతున్న ప్రదేశానికి వెళ్లారు. వారి డిమాండ్లను పరిశీలించి, ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు సంబంధించిన దోషులుగా ఎవరు తేలినా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. " మాకు న్యాయం కావాలి" అనే నినాదాల మధ్య వైద్యులను ఉద్దేశించి మమతా బెనర్జీ ప్రసంగించారు. "నేను ముక్కమంత్రిగా కాకుండా మీ "దీదీ"(అక్క)గా వచ్చాను. నా పదవి పెద్దది కాదు, ప్రజలు పెద్దవారు. నిన్న మీరింతా ఈ భారీ వర్షంలో నిరసన వ్యక్తం చేసినందుకు, నేను కూడా నిద్రపోలేదు. దయచేసి మీ డిమాండ్లను నెరవేరస్తానని నేను మీకు హామీ ఇస్తున్నాను"అని ఆమె అన్నారు. వైద్యులతో మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల రోగుల సంక్షేమ కమిటీలను తక్షణమే రద్దు చేసినట్లు బెనర్జీ ప్రకటించారు. సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇది నా చివరి ప్రయత్నం అని అన్నారు. సీఎం అక్కడ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆందోళనకు దిగిన వైద్యులు చర్యలు జరిగే వరకు తమ డిమాండ్లపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## "హిందువుల గురించి ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి"..
## కాంగ్రెస్‌పై విరుచుకుపడిన ప్రధాని మోడీ..



**న్యూఢిల్లీ,:** అమెరికాలో రాహుల్ గాంధీ టీమ్ ఇండియా టుడే జర్నలిస్టుపై జరిపిన దాడిపై ప్రధాని నరేంద్రమోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ క్రూరత్వానికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో కాశ్మీర్‌లోని దోడాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. అమెరికాలో జర్నలిస్టుపై జరిగిన దాడిని ఉద్దేశిస్తూ, రాహుల్ గాంధీ 'మొహబ్బత్‌కి దుకాన్' వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. " వారు (కాంగ్రెస్) మొహబ్బత్ కి దుకాన్ నడుపుతున్నట్లు చెప్పుకుంటారు. కానీ మన దేశానికి చెందిన ఒక జర్నలిస్టుపై అమెరికాలో కాంగ్రెస్ క్రూరమైన దాడికి పాల్పడింది. యూఎస్ఏలో భారతదేశ బిడ్డని అవమానించారు. వాక్ స్వాతంత్ర్యానికి చాంపియన్లుగా చెప్పుకునే వారు క్రూరత్వంలో మునిగిపోయారు." అని విమర్శించారు. జర్నలిస్టు పట్ల వ్యవహరించిన తీరు అమెరికా గడ్డపై భారతదేశ ప్రతిష్టను తగ్గించిందని ప్రధాని మోదీ అన్నారు. "రాజ్యాంగం" అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి మీడియా కీలక స్తంభం, ఓ జర్నలిస్టుని గదిలో బంధించి ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్య గౌరవాన్ని చాటి చెప్పే విషయమా..? భారత జర్నలిస్టుపై దాడి చేసి భారతదేశ ప్రతిష్టని పెంచుతున్నారా..? రాజ్యాంగం అనే పదం మీ నోటికి తగదా..? అని ప్రధాని కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడ్డారు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడాతో డల్లాస్‌లో ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు తనపై దాడి చేశారని ఇండియా టుడే ప్రతినిధి రోహిత్ శర్మ ఆరోపించారు. రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. బంగ్లాదేశ్‌లో హిందువులను లక్ష్యంగా చేసుకుని చంపడం గురించి శామ్ పిట్రోడాను తాను ప్రశ్నించినప్పుడ, కాంగ్రెస్ బృందంలోని సభ్యుడు అభ్యంతరం వ్యక్తం చేసిటన్లు శర్మ తెలిపారు. 30 నిమిషాల పాటు సాగిన ఈ ఘటనలో తన మొబైల్ ఫోన్ లాక్కున్నారని, ఇంటర్వ్యూ వీడియో మొత్తం డిలీట్ చేశారని రిపోర్టర్ తెలిపారు. తన అనుమతి లేకుండానే కాంగ్రెస్ కార్యకర్తలు తన ఫోన్‌ని అన్‌లాక్ చేశారని శర్మ చెప్పారు. ఈ ఘటనపై శామ్ పిట్రోడా స్పందించారు. "నేను దానిని పరిశీలిస్తాను. ఎవరైనా తప్పుగా ప్రవర్తించడాన్ని నేను ఆమోదించను. జర్నలిస్టులకు గౌరవం ఇవ్వకపోవడాన్ని నేను ఆమోదించను," అని అన్నారు. తాను ఎల్లప్పుడూ జర్నలిస్టులను గౌరవంగా మరియు గౌరవంగా చూస్తానని మరియు "ఫ్రీ ప్రెస్" కోసం నిలబడతానని నొక్కి చెప్పాడు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే..
## కాంగ్రెస్ ఎమ్మెల్యేలని ప్రచారం చేస్తున్నారు..



**హైదరాబాద్, :** ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్టస్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బడ్జెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రం ని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్పా అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

## కౌశిక్ రెడ్డి డ్రగ్స్ కి అలవాటు పడ్డారు..
## కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డి డ్రగ్స్ కి అలవాటు పడ్డారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తక్షణమే కౌశిక్ రెడ్డికి నార్కోటిక్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. కౌశిక్ రెడ్డి వ్యూహా త్మకంగానే ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చీరలు, గాజులు పంపడం కాదు.. ముందు ఆయన కట్టుకుని తిరగాలని అన్నారు. కాగా ఇటీవల కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ విషయంలో ప్రాంతీయ వివాదం తలెత్తింది. ఆంధ్రా వాళ్లు దాడి చేస్తే తెలంగాణ బిడ్డలు ఊరుకుంటామా అంటూ కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొత్తం మీద వీరిద్దరి మధ్య ఉన్న వ్యవహారం చినికి చినికి గాలివానలా మారుతుంది. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నాయిని రాజేందర్ కౌశిక్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం

### సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే నర్సంపేటలో సిపిఐ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ సభ



నర్సంపేట**(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా ప్రకటించడం అర్థ రహితం అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నర్సంపేటలో అంబేద్కర్ సెంటర్ నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో ర్యాలీ,సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో తక్కళపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కపట నాటకాలు ఆడుతున్నాయని




విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేమదుకేనని, నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్ర ఏమాత్రం లేదన్నారు. పైగా తెలంగాణ పోరాటాన్ని హిందూ,ముస్లీం మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడ సరికాదని అన్నారు. నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు అక్కపల్లి రమేష్, కందిక చెన్నకేశవులు గన్నారపు రమేష్, గోవర్దనా చారి,దామెర క్రిష్ణ, పాల కవి, ఇల్లందుల సాంబయ్య , పార్థసారధి, ఐతా యాకూబ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏండ్లు దాటిన బండ్లు ఇక తుక్కు కిందికే

- త్వరలో రాష్ట్రంలో రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్? ఫెసిలిటీ పాలసీ
- పొల్యూషన్?ను కంట్రోల్ చేసేందుకు రవాణా శాఖ నిర్ణయం
- పాత బండ్ల తుక్కుకు మార్కెట్ రేటు ప్రకారం డబ్బులు
- కొత్త బండ్లను కొంటే 10 శాతం డిస్కౌంట్
- వెహికల్స్?ను స్క్రాప్?గా మార్చేందుకు 3 కంపెనీలు రెడీ
- రాష్ట్రంలో గడువుతీరిన వాహనాలు 20 లక్షలపైనే



హైదరాబాద్,**(గౌతమ్ న్యూస్):** రాష్ట్రంలో వాహనాల పొగతో హైదరాబాద్, ఇతర సిటీల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన నేపథ్యంలో పొల్యూషన్ ను కంట్రోల్ చేయడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించారు. పదిహేనేండ్లు దాటిన టూ, త్రీ, ఫోర్ వీలర్లను ఇకపై రోడ్లపైకి అనుమతించరాదని, వాటిని తుక్కుగా మార్చాల్సిందేనని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే ఆర్వీఎస్ఎఫ్(రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీ) పేరుతో కొత్త పాలసీని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఈ పాలసీని అమలు చేస్తున్న మహారాష్ట్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో మన రవాణా శాఖ అధికారులు పర్యటించి పూర్తి స్థాయిలో స్టడీ చేశారు. కాల చెల్లిన వాహనాలను తుక్కుగా మార్చేందుకుగాను టెండర్లు ఆహ్వానించగా.. టాటా, మహీంద్రా, మరో కంపెనీ ముందుకు వచ్చాయి. ప్రస్తుతం ఈ కంపెనీలు హైదరాబాద్ తోపాటు మరో రెండు చోట్ల పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చే యూనిట్ల పనులు ప్రారంభించాయి. రాష్ట్రంలో టూ, త్రీ, ఫోర్ వీలర్లు కలిపి దాదాపు కోటికిపైనే ఉన్నాయి. వీటిలో సుమారు 20 లక్షలకుపైగానే 15 ఏండ్లు పైబడిన వెహికల్స్ ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు10 లక్షల పాత వెహికల్స్ ఉండవచ్చని భావిస్తున్నారు. రవాణా శాఖ అధికారికంగా ఈ లెక్కలు తీసే పనిలో నిమగ్నమైంది.

### పొల్యూషన్?తో పాటు నేరాల కట్టడి

వెహికల్ స్క్రాప్ పాలసీతో ఇటు పొల్యూషన్ ను కంట్రోల్ చేయడమే కాకుండా అటు నేరాలను కూడా బాగా తగ్గించవచ్చని రవాణా శాఖ అధికారులు చెప్తున్నారు. కొందరు పాత వెహికల్స్ ను ఇతరులకు అమ్మి కొత్తవి కొంటుంటారు. కానీ పాత వెహికల్ ను కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేయరు. దీనివల్ల పాత వాహనాలు మూడు, నాలుగు చేతులు మారినా.. అవి ప్రస్తుతం నడుపుతున్న వారి పేరిట కాకుండా వేరేవాళ్ల పేర్ల మీద ఉంటున్నాయి. ఇలాంటి బండ్లపై వచ్చి దొంగలు చైన్ స్నాచింగ్ లు, ఇతర నేరాలకు పాల్పడితే ఆ వెహికల్స్ నెంబర్ల ఆధారంగా క్రిమినల్స్ ను పట్టుకోవడం పోలీసులకు కష్టమవుతోంది. ఆ వాహనాల ఓనర్ల అడ్రస్ లకు వెళ్లి ఆరా తీస్తే.. తాము ఆ బండ్లను ఎప్పుడో అమ్మేశామని, ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో కూడా తెలియదని చెప్తున్నారు. అయితే, ఆర్వీఎస్ఎఫ్ పాలసీ అమలులోకి వస్తే ఇకపై 15 ఏండ్లు దాటిన పాత వెహికల్స్ ను స్క్రాప్ కు వేయడం తప్ప అమ్మేందుకు అవకాశం ఉండదు. ఆ వెహికల్ తప్పనిసరిగా రవాణా శాఖ రికార్డుల్లో ఉంటుంది. దీనివల్ల ఇటు కాలుష్యం, అటు నేరాలు రెండూ తగ్గుతాయని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే ఈ ఏడాది చివరిలోపే ఈ పాలసీ అమలు కావచ్చని అధికారులు చెప్తున్నారు.

### సర్టిఫికెట్ ఆధారంగా 10% డిస్కౌంట్

పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చడం వల్ల ఆ వెహికల్స్ ఓనర్లకు కొంత మేలు జరిగేలా కూడా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చినప్పుడు వచ్చే ఇనుప తుక్కుకు ఎన్ని కిలోలు అయితే అంత మొత్తానికి మార్కెట్ రేటు ప్రకారం ధరను చెల్లించనున్నారు. అలాగే వెహికల్ ఓనర్ కు ఒక సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. అతడు కొత్త వెహికల్ ను కొనేటప్పుడు ఈ సర్టిఫికెట్ చూపిస్తే 10 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నారు.

# తొలి సంవాదంలో ట్రంప్కు చావుదెబ్బలు!





కిందపడ్డా నేనే గెలిచా అని చెప్పుకొనే బాపతు గురించి తెలిసిందే. ఇప్పుడు అమెరికా ఎన్నికల్లో పోటీ పడుతున్న డోనాల్డ్ ట్రంప్ తీరు అలాగే ఉంది. తాను గెలవకపోతే ఓటమిని అంగీకరించేది లేదని చెబుతున్న పెద్ద మనిషి ఇప్పుడు సరికొత్త పల్లవి అందుకున్నాడు. అమెరికా ఎన్నికల్లో పోటీ పడుతున్న అధ్యక్ష అభ్యర్థులు బహిరంగ చర్చల్లో పాల్గొనటం ఒక ఆనవాయితీ. వాటిలో వారు చేసే ప్రసంగాలు కొంత మేరకు ఓటర్లను ప్రభావితం చేస్తాయి. మంగళవారం నాడు రిపబ్లికన్ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలిగా ఉన్న కమలా హారిస్ చేతిలో తొలి సంవాదంలో చావుదెబ్బలు తిన్నట్లు సర్వేలు వెల్లడించాయి. కొందరైతే 'ఓడినట్లు ' కూడా చెప్పారు. ఎబిసి మీడియా నిర్వహించిన బహిరంగ చర్చ తరువాత ట్రంప్ కంటే కమల 23 పాయింట్ల ఆధిక్యతలో ఉన్నట్లు తేలింది. ఇవన్నీ మీడియాలో చర్చగా మారటంతో సంవాదాన్ని నిర్వహించిన ఏబిసి సంస్థ వీక్షకుల అభిప్రాయాన్ని తారుమారు చేసిందని, తానే ముందున్నట్లు ట్రంప్ ప్రకటించుకున్నాడు.గొప్ప చర్చ చేసినందుకుగాను ఓటర్లు తనకు మద్దతివ్వటం ప్రారంభించారని, సర్వేల్లో అదే వెల్లడైనా కుహనా మీడియా వాటిని వెల్లడించటం లేదు రిగ్గింగు చేసినట్లు గతంలో ట్విటర్నుంచి బహిష్కరించిన తరువాత పెట్టుకున్న స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ వేదిక మీద రాసుకున్నాడు.సిఎన్ఎన్, యు గవ్, సోకాల స్ట్రాజీస్ అనే సంస్థల సర్వే ప్రకారం కమలకు 57,ట్రంప్కు 34శాతాల చొప్పున మద్దతిచ్చినట్లు ప్రకటించాయి. మరొక సిఎన్ఎన్ సర్వేలో 63-37శాతాలతో ఉన్నారు. ముదిమది తప్పినట్లుగా తొలుత డెమోక్రాట్ అభ్యర్థిగా ఉన్న జో బైడెన్ చర్చలో విఫలం కావటంతో అనేక మంది విమర్శించారు. ట్రంప్ పలుకుబడిలో ముందున్నట్లు విజయం సాధిస్తారని చెప్పారు. తరువాత జరిగిన హత్యాయత్నంతో గెలుపు ఖాయం అన్నారు. తీరా కమలా హారిస్ను రంగంలోకి దింపటంతో తొలి నుంచి ఆమె పోటా పోటీగా లేదా స్వల్ప మెజారిటీతో ఉన్నట్లు సర్వేలు తెలిపాయి. ప్రముఖులు, ఓటర్లను ప్రభావితం చేసే వారు ఎన్నికల్లో ఏదో ఒక పక్షాన్ని లేదా అభ్యర్థిని బలపరచటం సాధారణం, వారికి ఉన్న హక్కు. 'ఎక్స్' అధిపతి, ప్రపంచంలోనే పెద్ద



కుబేరుడు ఎలన్మస్క్ ట్రంప్ను సమర్థిస్తున్నాడు. అదే విధంగా గాయని, నటి, రచయిత్రి టేలర్ స్విఫ్ట్ కమలాహారిస్ను బలపరుస్తున్నట్లు ప్రకటించింది.ట్రంపే ఒక పెద్ద కంపు అనుకుంటే అతన్ని సమర్థిస్తున్న ఎలన్మస్క్ అంతకంటే సామాజిక మాధ్యమాల్లో ఉన్న అసహ్యకరమైన మనిషి అంటూ మస్క్ కుమార్తె వివియన్ జెనా విల్సన్ విరుచుకుపడింది. టేలర్ స్విఫ్ట్ను ఉద్దేశించి ఒక ఎక్స్ చేస్తూ 'బాగుంది టేలర్..నేను నీకు ఒక బిడ్డను ఇస్తా నా జీవితాంతం నీ కుక్కలకు కాపలా కాస్తా' అని పేర్కొన్నాడు. అమెరికా ఎన్నికల ప్రచారం ఎంతలా దిగజారి ఉంటుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. టేలర్ వ్యతిరేకతను తట్టుకోలేని ట్రంప్ అందుకు తగిన మూల్యం చెల్లిస్తావంటూ బెదిరింపులకు పూనుకున్నాడు. అంతే కాదు కమలా హారిస్ మీద నోరు పారవేసుకుంటున్నాడు. ఆమెకు కమ్యూనిస్టు ముద్రవేసి ఎరుపంటే భయం ఉన్న ఓటర్లను తనవైపు తిప్పుకొనేందుకు చూశాడు. ఎన్నికలో పోటీ చేస్తున్న కారణంగా ఇటీవలనే ఆఫ్రికన్గా మారిందని జాత్యంహంకారాన్ని రెచ్చగొట్టాడు. విధానపరమైన అంశాల మీద చర్చలో ఆమెతో గెలవలేక ఇలాంటి చౌకబారు మాటలతో ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్నాడు. తొలి నాలుగు సంవత్సరాల పదవీ కాలంలో చేసిన నిర్వాకాలను చూసిన అమెరికన్లు రెండోసారి పదవిలోకి ఎన్నుకోకుండా బుద్ధి చెప్పినా మనిషిలో ఎలాంటి మార్పు లేదు.నోరు లేనిదంటూ ట్రంప్ వర్ణించిన ఒక మహిళ ఒక బండరాయిలా చిదిమివేసిందని వాల్స్ట్రీట్ జర్నల్ రాసింది.తమనేత ఇలా చేశాడేమిటని సహాయకులే దిగ్భ్రాంతి చెందినట్లు, ఇక ట్రంప్ ప్రచారంలో పసలేదని తేలిందని రిపబ్లికన్ పార్టీ ఎన్నికల పండితులే పెదవి విరిచినట్లు కూడా విశ్లేషణలు వెలువడ్డాయి. ఎన్నికల సంవాదాలు ఒక సూచిక మాత్రమే. పోలింగ్ నవంబరు ఐదవ తేదీ గనుక ఇంకా చాలా సమయం ఉంది. ఈ లోగా జరిగే పరిణామాలు కూడా ప్రభావం చూపుతాయి. ఒకటి మాత్రం ఖాయం, నల్లేరు మీద బండిలా తన విజయం ఖాయం అని గొప్పలు చెప్పుకున్న ట్రంప్కు అంతసీన్ లేదని వివిధ సందర్భాలలో తేలింది.అనూహ్య పరిణామాలు జరిగితే తప్ప ట్రంప్ గెలిచే అవకాశాలు లేవని చెప్పవచ్చు.

## విశాఖకు 'వందే భారత్' రైళ్ల క్యూ.. ఎల్లుండి నుంచి మరో కొత్త సర్వీసు..




**అమరావతి,:** విశాఖకు "వందేభారత్" రైళ్లు క్యూ కడుతున్నాయి. ఎల్లుండి నుంచి మరో కొత్త సర్వీసు ప్రారంభంకాబోతోంది.. భారతీయ రైల్వేలలో వాల్తేర్ డివిజన్ ది ప్రత్యేక స్థానం. విశాఖ జంక్షన్ మీదుగా రోజూ 120 రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. సాధారణ రోజుల్లో లక్ష దాటుతుంది. అదే సెలవులు, పర్వదినాల్లో అయితే ప్రయాణికుల సంఖ్య దాదాపు రెట్టింపు. అయితే, డిమాండ్ కు అనుగుణంగా రైళ్ల ఫ్రీక్వెన్సీ వుండటం లేదనే విమర్శలు బలంగా వుండేవి. కానీ, వందేభారత్ ఎంట్రీ తర్వాత విశాఖ రైలు ప్రయాణీకులకు వెసులుబాటు లభించింది%ా% వివిధ గమ్యస్థానాలకు వెళ్లే సెమీ హైస్పీడ్ రైళ్ల సంఖ్య పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత సెకండ్ ప్లేస్‌లో వైజాగ్ నిలబడింది. ఈనెల 16న రెండు కొత్త సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఒకటి సికింద్రాబాద్ –నాగ్‌పూర్ మధ్య కాగా మరొకటి విశాఖ– దుర్గ్ జంక్షన్ మధ్య పరుగులు పెట్టనున్నాయి. వందే భారత్ నెట్‌వర్క్ విస్తరిస్తుండగా కొత్త సర్వీసులు రాకతో హైదరాబాద్‌కు ఐదు, విశాఖకు నాలుగుకు పెరిగినట్టు అవుతుంది. ప్రస్తుతం విశాఖ నుంచి సికింద్రాబాద్ కు రెండు.. భువనేశ్వర్ కు ఒకటి రాకపోకలు సాగిస్తున్నాయి. కొత్త వందేభారత్ సేవలు ప్రారంభం అయితే నాలుగు రాజధాని నగరాలను కనెక్ట్ చేస్తూ నెట్‌వర్క్ విస్తరించినట్టు అవుతుంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ సిటీ దుర్గ్‌కు వెళ్లే వందేభారత్.. ఆ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్ మీదుగా ప్రయాణిస్తుంది. ఒడిశా కేపిటల్ భువనేశ్వర్, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు ఇప్పటికే రెండు రైళ్లు ఉన్నాయి.. సికింద్రాబాద్ వెళ్లే క్రమంలో విజయవాడ జంక్షన్ టచ్ చేస్తుండగా మొత్తం నాలుగు విశాఖ నుంచి.. నాలుగు రాష్ట్రాలను కలుపుతూ వందేభారత్ నెట్‌వర్క్ విస్తరించింది. ఈ స్థాయిలో విశాఖకు ప్రాధాన్యత లభించడానికి విద్య, వైద్య, పారిశ్రామిక హబ్ కావడమేనని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. కాస్మోపాలిటిన్ హంగులతో కనిపించే విశాఖ నగరంలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు జీవిస్తుంటారు. ప్రధానంగా ఉత్తరాధి రాష్ట్రాల సంఖ్య ఎక్కువ. వీరందరికీ సౌలభ్యంగా వుండటంతో పా టు విశాఖకు పెరుగుతున్న ప్రాధాన్యత కూడా వందేభారత్ కేటాయింపులకు కారణం కానుంది. ఉత్త రాధి రాష్ట్రాలకు వెళ్ళే ప్రయాణీకుల నుంచి విశాఖ–దుర్గ్ వందేభారత్ కు మంచి ఆదరణ లభిస్తుందని వాల్తేర్ డివిజన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రవేశ పెట్టిన మూడు వందే భారత్ రైళ్లలో విశాఖ–సికింద్రాబాద్ సర్వీసులు 100 శాతం ఆక్యూపెన్సీతో నడుస్తున్నాయి. అదే భువనేశ్వర్ అయితే 80 శాతం ప్రయాణికులతో వెళ్తుంది.. ఈ సెమీ హైస్పీడ్ రైలులో ఛార్జీలు కొంచెం ఎక్కువే అయిన సరే ఆదరణ లభిస్తోంది. ఆత్యాధునిక టెక్నాలజీతో పాటు అనేక సౌకర్యాలు వుండటం ప్రయాణికుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఈ క్రమంలోనే మరిన్ని రూట్లలో వందేభారత్ రైళ్లను అందుబాటులోకి వచ్చే అవకాశాలు వున్నాయి..

## ప్రజాపాల దినోత్సవం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమే..




ప్రజాపాల దినోత్సవం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని బీజేపీ ఎంపీ కే.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యం లో తెలంగాణ విమోచన దినోత్సవంను జరుపుకోవడం ఇది మూడో సారి అన్నారు. అప్పటి ఉదంతాలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం అని తెలిపారు. నిజాం హైదరాబాద్ సంస్థానం నీ భారత్ లో విలీనం చేయను అంటే ప్రజలు తిరుగుబాటు చేశారని తెలిపారు. నిజాం రజాకార్లు ప్రజల మీద దాస్టికాలకి పాల్పడ్డారన్నారు. చివరకి ప్రజల పోరాటానికి నిజాం తల ఒగ్గక తప్పలేదన్నారు. 1948 సెప్టెంబర్ 17 న విముక్తి లభించిందన్నారు. ఆ స్వతంత్ర దినాన్ని ఇక్కడ జరుపుకోలేని పరిస్థితి అని తెలిపారు. మజ్లిస్ , ఎంఐఎం ఒత్తిడితో తెలంగాణ విమోచన దినోత్సవంను ప్రభుత్వం జరపడం లేదని మండిపడ్డారు. మహారాష్ట్ర, కర్ణాటకలో విమోచన దినం జరుపుకుంటుంటే ఇక్కడ మాత్రం జరుపుకోవడం లేదన్నారు. మజ్లిస్ కు ఇబ్బంది కలుగకుండా గత సీఎం సెప్టెంబర్ 17 ను జాతీయ సమైక్యత దినంగా నిర్వహించారని తెలిపారు. కుహనా మేధావులు, కమ్యూనిస్టులు తెలంగాణ విద్రోహ దినం అంటున్నారని అన్నారు. హైదరాబాద్ దేశంలో విలీనం అయిన తర్వాత కూడా కమ్యూనిస్టులు ఎందుకు పోరాటం చేశారో చెప్పాలన్నారు. మిలటరీతో యుద్ధం దేని కోసం చేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి.. కూని రాగాలు తీయడం కాదు విమోచనం అనే పదం ఎందుకు వాడడం లేదని ప్రశ్నించారు. మొక్కుబడి కోసం ప్రజాపాలన దినోత్సవం జరుపుతున్నారని తెలిపారు. అయినా దాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవం కార్యక్రమానికి సీఎంను ఆహ్వానించామన్నారు. సీఎం రామని సమాచారం ఇచ్చారన్నారు. మజ్లిస్ ఒత్తిడి కి తలొగ్గి అయన రావడం లేదని తెలిపారు. వారి మెప్పుకోసం పని చేస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన ఉద్యమాన్ని అవమానించడమే అని అన్నారు. ప్రజా పాలన దినోత్సవం కాదు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని తెలిపారు. ప్రజాపాల దినోత్సవం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమానికి హాజరు కాకుండా ముఖం చాటేయ్యడానికే కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌పై సీఎం ఎంకే స్టాలిన్ సీరియస్..



కేంద్ర ఆర్థిక మంత్రికి క్షమాపణలు చెప్పిన జీఎస్‌టీ గురించి ప్రశ్నలు అడిగిన రెస్టారెంట్ యజమాని చెప్పిన వీడియో వైరల్ కావడంతో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈరోజు (శనివారం) స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీపై న్యాయమైన డిమాండ్లు చేసినందుకు కేంద్ర మంత్రి వ్యవహరించిన తీరు సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అలాగే, జీఎస్‌టీపై మాట్లాడిన వ్యక్తికి ఏమి జరిగిందో చూస్తే చాలా నిరుత్సాహంగా ఉందన్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వ సహకారం ఇంకా అందలేదు.. నిన్న ( శుక్రవారం) కూడా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాకు రుణ సాయం అందిందని చెప్పారని.. కానీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కేంద్ర సర్కార్ ఇవ్వలేదని ముఖ్యమంత్రి స్టాలిన్ తేల్చి చెప్పారు. కాగా, కోయంబత్తూరులో గల శ్రీ అన్నపూర్ణ హెూటల్ యజమాని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెబుతున్నట్లు ఉన్న వీడియోను తమిళనాడు రాష్ట్ర బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వివాదం తలెత్తింది. రెస్టారెంట్ యజమాని, ఆర్థిక మంత్రి మధ్య జరిగిన సంభాషణను బహిరంగపరచినందుకు రాష్ట్ర బీజేపీ చీఫ్ అన్నామలై పార్టీ తరపున క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా గోప్యతను ఉల్లంఘించినందుకు విచారం వ్యక్తం చేస్తున్నాం.. అన్నపూర్ణ చైన్ ఆఫ్ రెస్టారెంట్స్ యజమాని శ్రీనివాసన్‌కు క్షమాపణలు చెప్పారు. ఇక, తమిళనాడు హెూటల్ యజమానుల సంఘం అధ్యక్షుడు కూడా అయిన శ్రీనివాసన్ సెప్టెంబరు 11న కోయంబత్తూరులో ఆర్థిక మంత్రి హాజరైన సమావేశంలో జీఎస్‌టిపై సమస్యలను లేవనెత్తారు. స్వీట్, మసాలా ఆహారంపై పన్ను విధించడంలో ఉన్న వ్యత్యాసాలను చూపించారు. తీపిపై ఐదు శాతం జీఎస్‌టి విధించగా.. సావరీస్‌పై 12 శాతం, క్రీమ్‌తో కూడిన బన్స్‌పై (బన్స్‌పై జీఎస్‌టి లేదు)18శాతం విధించడంతో కస్టమర్లు తరచూ ఫిర్యాదు చేస్తున్నారని హెూటల్ యజమాని శ్రీనివాసన్ పేర్కొన్నారు.

# ఎస్టీలనూ ఏబీసీడీలుగా వర్గీకరించాలి!





ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎస్టీ జాబితాలో ఉన్న గిరిజన తెగలను, కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాల్సిన అవసరం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 33 ఆదివాసీ తెగలలో రాజ్యాంగం, రిజర్వేషన్ ఫలాలను సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగ రంగాల్లో కొన్ని కులాలు మాత్రమే అనుభవిస్తూ మిగతా 30 తెగలను అభివృద్ధికి దూరంగా నెడుతున్నాయి. ఎస్టీ జాబితాలో కేవలం విద్యపరంగా రిజర్వేషన్‌లో చేరిన లంబాడి, యానాది, ఎరుకుల కులాలు ఈరోజు ఎక్కువ లబ్ధి పొందుతున్నట్లు మిగత ఆదివాసీ తెగలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆదివాసీ 30 తెగలు అభివృద్ధికి దూరంగా అడవులలో ఉంటూ జంతువులతో సహజీవనం కొనసాగిస్తున్న సందర్భంలో ఎస్టీ వర్గీకరణ అంశం చాలా కీలకం. గత కొన్నేళ్ళుగా ఎస్టీ జాబితా నుంచి. లంబాడీలను తొలగించాలని ఉద్యమం ఉవ్వెత్తున లేచినప్పటికీ పాలకులు సరిగ్గా స్పందించలేదు. ఆ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఇప్పుడు తేలే అవకాశం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కొంతమంది ఆదివాసీ మేధావులు ఎస్టీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలన్న డిమాండ్ ముందుకు తెస్తున్నారు. నాడు ఆంధ్రా వలసల గురించి కొట్లాడిన తెలంగాణ సమాజం నేడు మహారాష్ట్రలో బీసీలుగా, కర్ణాటకలో ఎస్సీలుగా, రాజస్థాన్‌లో ఓసీలుగా చెలామణీ అవుతూ లక్షలాదిగా తెలంగాణలోకి వలసలు వస్తున్న లంబాడీలు ఇక్కడ విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఆదివాసీల రిజర్వేషన్లు దోచుకుంటున్నా పట్టించుకోవటం లేదు. ఒకే రాష్ట్రంలో ఉన్న ఆంధ్రావి వలసలు అయితే పక్క రాష్ట్రాల నుంచి వచ్చే లంబాడాలవి వలసలు కావా? లంబాడీ తెగ ప్రజలను గత కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మొదలు టీడీపీ, తర్వాత టీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఓటు బ్యాంక్ కోసం ఎస్టీలుగా గుర్తిస్తూ మూల ఆదివాసులకు అన్యాయం చేస్తున్నాయి. ఇంకొక ఆకు ఎక్కువ చదివిన కేసీఆర్ లంబాడి తెగప్రజలే నిజమైన ఆదివాసులుగా గుర్తిస్తూ, అడవిలోని మూలవాసులపై మావోయిస్టులన్న ముద్ర వేశారు. అడవులను కాపాడుతున్న ఆదివాసులను హరితహారం పేరుతో, ఓపెన్ కాస్ట్ గనుల పేరుతో, ఖనిజాల వెలికితీత పేరుతో వేధించారు. అడవులను నాశనం చేస్తూ తిరిగి ఆదివాసులే అడవులను నాశనం చేస్తున్నారని ఉల్టా ప్రచారం చేశారు. ఆదివాసీ – –లంబాడీ తెగల మధ్య ఘర్షణకు కూడా కేసీఆర్ ప్రభుత్వమే కారణం. మైదాన ప్రాంతాలలో నివసిస్తున్న లంబాడీ తెగ ప్రజల్లో కొందరు పేదలు ఉన్నప్పటికీ ఎక్కువ శాతం మంది అడవిలోని మూల ఆదివాసుల కన్నా సామాజికంగానూ, నాగరికంగానూ అభివృద్ధి చెందినవారు. వీరు తమ తెలివితేటలతో 90శాతం ఎస్టీ రిజర్వేషన్లను ఉపయోగించుకుంటున్నారు. ఇది బహిరంగ సత్యం. పాలకులు, అధికారులు కూడా పలుకుబడికలిగిన వాళ్లకే ఉపయోగపడుతున్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం లేని ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతున్నది. వాళ్లకు చెప్పాల్సిన, అందాల్సిన రిజర్వేషన్లు దక్కడం లేదు. అందుకే మూల ఆదివాసులకు – వలస లంబాడీ తెగ ప్రజలకు మధ్య ఆదిలాబాద్‌లో ఘర్షణ మొదలైంది. వీళ్ల మధ్య ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ ఘర్షణ రాష్ట్రమంతటా కార్చిచ్చులా పాకుతుంది. భౌతికదాడులు చేసుకునే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఇప్పుడు అదిలాబాద్, వరంగల్, ఖమ్మంలో న్యాయం కోసం పోరాడుతున్న ఆదివాసీ నేతలపై వందల కొద్దీ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. కాయితా లంబాడీలను, వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలిపి 12శాతం రిజర్వేషన్ ఇస్తామనడం ఓటు బ్యాంక్ కోసం కేసీఆర్ వేసుకున్న ఎత్తుగడ. ఇది కేసీఆర్, టీఆర్ఎస్ ప్రభుత్వ మోసం. ఇలాంటి మోసకారితరాన్ని పక్కనబెట్టి ఎస్టీ జాబితాలో కొత్తగా ఎవరినీ చేర్చకుండా ఎస్టీలో ఏబీసీడీ వర్గీకరణ చేయాలి.

# ఇలా చేయటం సబబేనా!



లేవనెత్తిన సమస్యల తీవ్రతను చాటడం, వాటిని పరిష్కరించుకోవటానికి పట్టువిడుపులు ప్రదర్శించటం, గరిష్ఠంగా సాధించుకోవటం ఏ ఉద్యమానికైనా ఉండాల్సిన మౌలిక లక్షణాలు. పశ్చిమబెంగాల్‌లో జూనియర్ డాక్టర్లు నెల రోజులకుపైగా సాగిస్తున్న ఉద్యమం ఈ ప్రాథమిక సత్యాన్ని గుర్తించాల్సి వుంది. ఆర్‌జీ కర్ వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రిలో తమ సహచర వైద్యురాలు 36 గంటలు నిర్విరామంగా రోగులకు సేవలందించి సేదతీరిన నిశిరాత్రిలో దుండగులు ఆమెపై అత్యాచారం జరిపి పొట్టనబెట్టుకున్న వైనం వెల్లడయ్యాక జూనియర్ డాక్టర్ల ఆగ్రహం కట్టలుతెంచుకుంది. ఆ ఉద్యమాన్ని తుంచేయడానికి, సాక్ష్యాధారాలు మాయం చేయడానికి గూండాలను ఉసిగొల్పి విధ్వంసం సృష్టించిన తీరు వారిని మరింత రెచ్చగొట్టింది. ఉన్నతాదర్శాలతో ఈరంగంలో అడుగుపెట్టిన యువ వైద్యులను పాలనా నిర్వాహకులు వేధించుకు తినటం, మాఫియాలుగా మారటం, పాలకులు పట్టనట్టు వ్యవహరించటం వాస్తవం. తూట్లు పూడుస్తున్నట్టు కనబడు తూనే తూములు తెరిచిన చందంగా పాలకులు వ్యవహరించిన తీరు దాచేస్తే దాగని సత్యం. జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలు ఎటువంటివో, అవి ఎంత ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయో ఇవాళ దేశమంతా తెలిసింది. కొంత హెచ్చుతగ్గులతో ఇంచుమించు ప్రతి రాష్ట్రంలోనూ ఇలాంటి దయనీయ స్థితిలోనే జూనియర్ డాక్టర్లు తమ వృత్తిని కొనసాగించాల్సి వస్తున్నదని కూడా అందరూ గ్రహించారు. ప్రజావైద్యరంగంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన అవ్యవస్థ దళారీలనూ పెత్తందార్లనూ సృష్టించిందని, ఆ రంగాన్ని రోగగ్రస్తం చేసిందని జనంగుర్తించారు. దేన్నయినా రాజకీయ కోణంలోనే చూడటం అలవాటైన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీన్నుంచి కూడా అవలీలగా బయటపడగలమని తొలుత భావించారు. పైపై చర్యలతో ఉద్యమాన్ని సద్దుమణగనీయొచ్చని ఆశించారు. పరిస్థితి చేయి దాటుతున్నదనిఆలస్యంగా గ్రహించారు. గురువారం ఉద్యమకారులతో చర్చించడానికి రాష్ట్ర సెక్రటేరియట్‌లోరెండు గంటలకు పైగా వేచిచూసి, వారు వచ్చే అవకాశం లేదని గ్రహించాక రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ప్రజలకోసం రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని కూడా ప్రకటించారు. మొదట్లో సమస్య పరిష్కారానికి సిద్ధపడని ఆమె వైఖరివల్లనే సమస్య జటిలంగా మారిందన్నది వాస్తవం. వైద్య సాయం అందక, ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేకపలువురు మరణించారు. ఈ పాపం నుంచి ఆమె తప్పించుకోలేరు. తన స్వభావానికి భిన్నంగా ఉద్యమం విరమించుకోవాలని ముకుళిత హస్తాలతో ఉద్యమకారులను వేడుకోవటం, వారితో చర్చించటానికి సుదీర్ఘ సమయం వేచిచూడటం ఇది గ్రహించబట్టే. చేతులు కాలాక ఆకులు పట్టు కోవటం లాంటిదే ఇది. అయితే ఉద్యమకారులుగా పట్టువిడుపులు ప్రదర్శించాలని జూనియర్ డాక్టర్లు కూడా గుర్తించాలి. ఉద్యమం విరమించి విధులకు హాజరు కావాలని ఇప్పటికి మూడుసార్లు సర్వోన్నత న్యాయస్థానం కోరింది. అలా చేరితే ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు ఉండబోవని మొన్న పదో తేదీన వారికి చెప్పింది కూడా. జరిగిన దుస్సంఘటనపై దర్యాప్తు జరపాలని, పని పరిస్థితులు మెరుగు పర్చాలని, జూనియర్ డాక్టర్లకు భద్రత కల్పించాలని, పని గంటల భారాన్ని తగ్గించాలని మొదట్లో కోరారు. ఇప్పుడు సీబీఐ దర్యాప్తు చురుగ్గా సాగుతోంది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను, మరికొందరిని తొలగించారు. పలువురిని అరెస్టు చేశారు. జూనియర్ డాక్టర్లు లేవనెత్తిన మౌలిక సదుపాయాల కల్పనకు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కానీ ఉద్యమకారుల డిమాండ్లు పెరుగుతూ పోతున్నాయి. వైద్యరంగ ప్రక్షాళన కోసం వైద్య విద్యా డైరెక్టర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి, నగర పోలీస్ కమిషనర్ రాజీనామా చేయాలని తాజాగా వారు కోరుతున్నారు. అంతే కాదు... తమతో మమత జరపదల్చుకున్న చర్చలను చానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేయాలనిడిమాండ్ చేశారు. అందుకు ఒప్పలేదన్న కారణంతో గురువారం చర్చలను బహిష్కరించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టే తన కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నప్పుడు చర్చలు ప్రజలందరూ చూసేలా జరగటంలో తప్పేముందన్నది వారి ప్రశ్న. వినటానికి సబబే అనిపించవచ్చు. కానీ మమత అంటున్నట్టు సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు సాగుతోంది. దానిపై బహిరంగ చర్చ మంచిదేనా? దుండగుల దాడిలో బలైపోయిన యువ వైద్యురాలి కుటుంబసభ్యుల గోప్యత ఏం కావాలి? ఉద్యమకారులు రాష్ట్రపతికి, ఉపరాష్ట్రపతికి, ప్రధానికి లేఖలు రాశారు. కానీ ఇప్పటికే తీసుకున్న చర్యలకు మించి వారేం ఆశిస్తున్నారనుకోవాలి?నిరుపేద వర్గాలకు చెందిన వృద్ధులు, గర్భిణులు, దీర్ఘవ్యాధులతో బాధపడేవారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు లభించక తల్లడిల్లుతున్నారు. దాదాపు 25 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారని మీడియా కథనాలు చెబుతున్నాయి. 8,000 మంది జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా వైద్య సేవలు అందించలేమని సర్కారీ ఆస్పత్రులు చేతులెత్తేయటం వల్ల అంతంతమాత్రంగా బతుకీడుస్తున్నవారు సైతం రోగాలబారిన పడిన తమ ఆప్తుల్ని రక్షించుకోవటానికి అప్పులుచేసి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. అందుకే జూనియర్ డాక్టర్లు తమ బాధ్యత గుర్తెరగాలి. పాలకులపై తమకున్న ఆగ్రహం దారితప్పి సామాన్యులను కాటేస్తున్న వైనాన్ని గమనించాలి. తమ డిమాండ్లకు సమాజం నుంచి సానుకూలత, సానుభూతి వ్యక్తమవుతున్న తరుణంలోనే విధుల్లో చేరాలి. తెగేదాకా లాగటం మంచిది కాదని తెలుసుకోవాలి.

# ఈ బద్ధకం వదిలేద్దాం!




ఆరోగ్యమే మహాభాగ్యమంటాం. ఆరోగ్యంగా ఉండేందుకు కనీసపాటి శ్రమైనా చేస్తున్నామా? శారీరక శ్రమ, క్రమం తప్పని కదలికల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిసినా, భారతీయులు బద్ధకపు జీవనశైలినే అనుసరిస్తున్నారట. క్రియాశీలక జీవనవిధానానికి సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) కొన్ని మార్గదర్శకాలు పేర్కొంది. కానీ, మన దేశం నుంచి 20 కోట్ల మంది (15.5 కోట్ల మంది వయోజనులు, 4.5 కోట్ల మంది కౌమార వయస్కులు) వాటిని పాటించడంలో విఫలమవుతున్నారు. డాల్‌బెర్గ్ వారి 'స్టేట్ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ' (సాపా) నివేదిక తాజాగా ఈ సంగతి వెల్లడించింది. ఈ నివేదిక ఆందోళన కలిగించడమే కాక, ఆటలు, వ్యాయామం విషయంలో భారతీయులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజానికి, ఇలాంటి జాతీయ స్థాయి సర్వే జరగడం ఇదే తొలిసారి. మేధావుల బృందమైన 'డాల్ బెర్గ్ అడ్వైజర్స్', స్వచ్ఛంద సంస్థ 'స్పోర్ట్స్ అండ్ సొసైటీ యాక్సలరేటర్' సంయుక్తంగా జరిపిన ఈ అధ్యయనం అనేక ఆందోళనకరమైన ధోరణులను వెల్లడించింది. మన దేశంలో వయోజనుల్లోని కాస్తంత పెద్దవారిలో 48 శాతం మంది ఆటల లాంటి శారీరక శ్రమ చేసేందుకు తమ వయసు మీద పడింది అనేస్తున్నారట. ఇంకా చిత్రం ఆటలు ఆడపిల్లలకు సురక్షితం కాదన్న అభిప్రాయంలో 45 శాతం మంది ఉన్నారట. అలాగే, శారీరక శ్రమ చేయడం ఋతుస్రావ మహిళలకు నష్టదాయకమనీ, ఒంటికి దెబ్బలు తగిలితే వివాహ అవకాశాలు దెబ్బ తింటాయనీ, భౌతిక శ్రమ వల్ల పెళ్ళయిన అమ్మాయిలకు గర్భస్రావం అవుతుందనీ... ఇలా రకరకాల దురభిప్రాయాలు నెలకొన్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో... అలాగే పురుషులతో పోలిస్తే మహిళల్లో శారీరక శ్రమ బాగా తక్కువవడం గమనార్హం. దీనికి కారణాలు లేకపోలేదు. శారీరక శ్రమ చేసేందుకు అనుకూలంగా ఉద్యానాలు, మైదానాల లాంటి బహిరంగ ప్రదేశాలు పట్టణాల్లో కరవై పోయాయి. అందువల్ల గ్రామాలతో పోల్చి చూసినప్పుడు పట్టణాల్లో శారీరక శ్రమ రాహిత్యం రెట్టింపు ఉంటోంది. నగర జనాభా మరీ అతి సున్నితంగా తయారైంది. ఇక, మన భారతీయ మహిళల్లో... నూటికి 75 మందికి రకరకాల ఇంటిపనుల్లోనే సమయమంతా గడిచిపోతుంది. ఫలితంగా వారికి వ్యాయామం చేసేందుకు తీరిక దొరకని పరిస్థితి. ఈ కారణాలన్నీ కలిసి కొంప ముంచుతున్నాయి. జీవనశైలి వ్యాధులకు దారి తీస్తున్నాయి. చాలామంది రోజూ నడుస్తున్నామంటారు. నడక వల్ల ప్రయోజనాలు ఉన్నాయి కానీ, ఆరోగ్యవంతమైన శరీరానికి అదొక్కటే సరిపోదని నిపుణుల ఉవాచ. తాజా సర్వే ఒక్కటే కాదు... ప్రతిష్ఠాత్మక 'లాన్సెట్' పత్రికలో ఇటీవలే ప్రచురితమైన మరో అధ్యయనం సైతం భారతీయ వయోజనుల్లో నూటికి 50 మంది శారీరకంగా తగినంత శ్రమ చేయట్లేదని పేర్కొంది. అంతంత మాత్రపు శారీరక శ్రమతోనే వయోజనులు సరిపెట్టుకొంటున్న ధోరణి ఉన్నతాదాయాలుండే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కనిపిస్తోంది. ఆ తరువాత రెండోస్థానంలో దక్షిణాసియా ప్రాంతం నిలిచింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహా పలువురు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం చెబుతున్న మాట. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే... మన దేశంలోని వయోజనుల (కనీసం 18 ఏళ్ళు, ఆపైన ఉన్నవారి)లో పెద్దగా శారీరక శ్రమ చేయని సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. 2000 నాటికి అలాంటివారు 22 శాతం పైచిలుకు ఉంటే, 2010 నాటికి వారు 34 శాతం దాకా పెరిగారు. 2022 నాటికి 50 శాతం దాకా చేరారు. ఇలాగే కొనసాగితే... 2030 నాటికల్లా ఇలాంటివాళ్ళు ఏకంగా 60 శాతానికి చేరతారని అంచనా. ఇది శారీరక, మానసిక ఆరోగ్యపరంగానే కాదు... సామాజికంగానూ ప్రమాదఘంటికే! రోజూ బద్ధకంగా, శారీరక శ్రమ లేకుండా గడిపేస్తుంటే... మధుమేహం, గుండెజబ్బు వచ్చే ముప్పుంది. నిజానికి, ఎంతసేపూ కదలకుండా కూర్చొనే జీవనశైలి, శారీరక శ్రమ అంతకంతకూ తగ్గిపోవడం వల్ల ప్రపంచమంతటా ఈ జబ్బుల బారినపడుతున్నవారు పెరుగుతున్నారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై భారం పడుతోందని డబ్ల్యూహెచ్ఓ మాట. అంతేకాదు... ఈ బద్ధకపు జీవన విధానం వల్ల మన దేశంలో దాదాపు 25.4 కోట్లమందికి పైగా స్థూలకాయంతో, 18.5 కోట్ల మంది దాకా 'చెడు కొలెస్ట్రాల్'తో బాధపడుతున్నట్టు వెల్లడైంది. ఆరోగ్యానికే కాదు... దేశ ఆర్థిక బలిమికీ శారీరకంగా చురుకుదనం అత్యంత కీలకం. మన దేశ జనాభా మొత్తం శ్రమకు నడుంబిగిస్తే, 2047 నాటికి దేశ స్థూల జాతీయోత్పత్తి రూ. 15 ట్రిలియన్లు దాటిపోతుందని అంచనా. స్థూలకాయం, లాంటి జబ్బులు తగ్గడమే కాదు, వాటి కోసం ఖర్చు చేస్తున్న రూ. 30 ట్రిలియన్లు ఆదా అవుతాయి. లెక్కతీస్తే, ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది తగిన శారీరక శ్రమ చేయక చెరుపు చేస్తున్నారు, చేసుకుంటున్నారు. ఇక, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాల్ని బట్టి చూసినా శారీరక శ్రమరాహిత్యం అత్యధికంగా ఉన్న 195 దేశాల్లో భారత్ 12వ స్థానంలో నిలిచిందని 'లాన్సెట్' అధ్యయనం. రోజువారీ వ్యాయామంతో సమయం వృథా అనీ, ర్యాంకుల చదువులతోనే జీవితంలో పైకి వస్తామనీ, ఆటలు అందుకు ఆటంకమనీ భావించే తల్లితండ్రుల ఆలోచనా ధోరణి ఇకనైనా మారాల్సి ఉంది. మనమైనా, మన దేశమైనా పైకి రావాలంటే... మనుషుల శారీరక, మానసిక ఆరోగ్యమే కీలకం. ప్రభుత్వాలు అది గుర్తించి ఆటలతో మేళవించిన విద్యా ప్రణాళికను తప్పనిసరి చేయాలి. పౌరుల కోసం వ్యాయామ కేంద్రాల వసతులూ పెంచాలి. ఎందుకంటే, జీవన సౌంద ర్యమే కాదు... జగమంతటినీ లక్ష్మీనివాసంగా మార్చే మహత్తు శ్రమశక్తిదే మరి!